నవభూమి
హైదరాబాద్
08 జులై,2025 మంగళవారం|పేజీలు:15
www.epaper.navabhoomi.in

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డివి అన్నీ అబద్ధాలే: కేటీఆర్



**హైదరాబాద్, జులై 07:** సీఎం రేవంత్ రెడ్డి అన్నీ అబద్ధాలే మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారని.. అవి చేయలేదని చెప్పారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఉమ్మడి మెదక్ జిల్లాలకు చెందిన పలు పార్టీల నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి కోతలు సరిపోవని.. కర్రు కాల్చి వాతలు పెట్టాలన్నారు. ఆ విధంగా మీరందరూ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. గతంలో చాలా మంది ముఖ్యమంత్రులను చూశామని.. కానీ ఇలాంటి ముఖ్యమంత్రిని తాను చూడలేదంటూ రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డిది నోరా లేకుంటే మోరీనా అంటూ సందేహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. రుణ మాఫీ లేదు.. రైతు బంధు లేదంటూ రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని ఎద్దేవా చేశారు.

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు గెలుస్తామని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని.. అందుకే వందనా నీ బొందనా అని తాను స్పందించానని కేటీఆర్ చెప్పారు. ఇది కోతల ప్రభుత్వమంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అభివర్ణించారు. తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ఆ కుర్చీలో కూర్చున్నారంటేనే.. అందుకు కేసీఆరే కారణమన్నారు. కేసీఆర్, టీఆర్ఎస్ లేకపోతే.. గులాబీ జెండా ఎగరకుంటే.. తెలంగాణ వస్తుండేనా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఆ విషయం రేవంత్ రెడ్డికి తెలియదా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. పదేళ్ల పాటు తాము సైతం అధికారంలో ఉన్నామన్నారు. కానీ తాము ఈ విధంగా ఎగిరెగిరి పడలేదన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో ఆరాచకాలను ఈ సందర్భంగా కేటీఆర్ వివరించారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అంటూ సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు.

# తెలంగాణ మహిళలు ప్రపంచంతో పోటీ పడుతున్నారు

❑ సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్:** ప్రకృతిని మనం కాపాడితేనే.. ప్రకృతి మనల్ని కాపాడుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. 'వనమే మనం మనమే వనం' అని పెద్దలు చెప్పారని గుర్తుచేసుకున్నారు. ఈ ఏడాది 18 కోట్ల మొక్కలు నాటాలని తమ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పుకొచ్చారు. అమ్మ పేరుతో ఒక మొక్కను నాటాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారని గుర్తుచేశారు. అమ్మలు కూడా పిల్లల పేరుతో ఓ మొక్కను నాటాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. ప్రతీ ఇంట్లో కనీసం రెండు మొక్కలు నాటాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. మీ పిల్లల్లాగే వాటిని సంరక్షిస్తే తెలంగాణ రాష్ట్రమంతా పచ్చదనంతో నిండిపోతుందని ఉద్ఘాటించారు. ఇవాళ(సోమవారం) ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వనమహోత్సవం- 2025 కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రుద్రాక్ష మొక్కను నాటి వనమహోత్సవాన్ని సీఎం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, వేం నరేందర్ రెడ్డి. పీసీసీఎఫ్ డా. సువర్ణ, ఇతర అటవీ అధికారులు పాల్గొన్నారు. అనంతరం అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ఈ సందర్భంగా మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. మహిళలను ప్రోత్సహిస్తూ తమ ప్రభుత్వం ముందుకు వెళుతోందని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతను ఆడబిడ్డలకు అప్పగించామని గుర్తుచేశారు.


ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడమే కాదని.. ఆర్టీసీకి వెయ్యి బస్సులను అద్దెకు ఇచ్చేలా ప్రోత్సహించి వారిని బస్సులకు యజమానులను చేశామని పేర్కొన్నారు. హైటెక్ సిటీలో విప్రో, మైక్రోసాఫ్ట్ సంస్థలు ఉండేచోట మహిళా సంఘాలు తయారు చేసిన వస్తువులను మార్కెటింగ్ చేసుకునే సదుపాయం కల్పించామని వెల్లడించారు. తెలంగాణ మహిళలు ప్రపంచంతో పోటీ పడుతున్నారని చెప్పుకొచ్చారు. మహిళా సంఘాలు తయారు చేసిన వస్తువులను చూసి మిస్‌వరల్డ్ పోటీదారులు అభినందించారని పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు సీఎం రేవంత్‌రెడ్డి.

తెలంగాణ రాష్ట్రంలో వెయ్యి బస్సులకు మహిళలు యజమానులు అయ్యారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మహిళల అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేశామని పేర్కొన్నారు. హై టెక్ సిటీ పక్కన మహిళా శక్తి భవన్ నిర్మించామని గుర్తుచేశారు. ఐకేపీ సెంటర్ల ద్వారానే వడ్లు కొనుగోలు జరుగుతోందని తెలిపారు.

గత కేసీఆర్ ప్రభుత్వం ఆడబిడ్డలను పట్టించుకోలేదని విమర్శించారు. గత ప్రభుత్వంలో ఐదేళ్ల వరకు మంత్రివర్గంలో మహిళలు లేరని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్ తెచ్చిందే కాంగ్రెస్ అని ఉద్ఘాటించారు. త్వరలోనే చట్టసభల్లో కూడా మహిళలకు 33శాతం రిజర్వేషన్ రాబోతుందని ప్రకటించారు. 51 అసెంబ్లీ స్థానాలు మహిళలకు రిజర్వ్ కానున్నాయని చెప్పుకొచ్చారు. 51కి మరో పది కలిపి మహిళలకు ఎమ్మెల్యే సీట్లు కేటాయిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

ఢిల్లీకి సీఎం రేవంత్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డి ఇవాళ (సోమవారం) ఢిల్లీలో పర్యటించనున్నారు. మధ్యాహ్నానికి ఢిల్లీకి సీఎం చేరుకోనున్నారు. రెండు రోజుల పాటు ముఖ్యమంత్రి ఢిల్లీలోనే ఉండనున్నారు. పలువురు కేంద్రమంత్రులను కలవనున్నారు.

మధ్యాహ్నం 2.30కి కేంద్ర క్రీడలు, కార్మికశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ కానున్నారు. తెలంగాణ రాష్టానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై సీఎం చర్చించనున్నారు. కేంద్ర ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డాను కలిసి మాట్లాడనున్నారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



# ఖేలో ఇండియా గేమ్స్ తెలంగాణలో నిర్వహించండి

❑ క్రీడాభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయించండి
❑ ఒలింపిక్స్‌లో రెండు గేమ్స్ తెలంగాణలో నిర్వహించండి
❑ క్రీడాకారులకు రైలు ప్రయాణ ఛార్జీల్లో రాయితీ పునరుద్ధరించండి
❑ కేంద్ర క్రీడల శాఖ మంత్రి మాండవీయకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జులై 7:** ఖేలో ఇండియా గేమ్స్-2026ను తెలంగాణలో నిర్వహించాలని కేంద్ర క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ మంత్రి మన్‌సుఖ్ ఎల్. మాండవీయకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఖేలో ఇండియాతో పాటు జాతీయ క్రీడలు, జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు ఆతిథ్యమిచ్చే అవకాశాన్ని పరిశీలించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. కేంద్ర మంత్రి మన్‌సుఖ్ ఎల్.మాండవీయను ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కలిశారు. ఖేలో ఇండియా కింద క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి, క్రీడాకారుల శిక్షణ, క్రీడా నిపుణులఎంపిక ఇతర కార్యక్రమాలకు నిధులు కేటాయించాలని కోరారు. భువనగిరిలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం, రాయగిరిలో స్విమ్మింగ్ పూల్, మహబూబ్‌నగర్‌లోని పాలమూరు యూనివర్సిటీలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో మల్టీపర్పస్ హాల్, హైదరాబాద్ హకీంపేట్ లో అర్చరీ రేంజ్, సింథటిక్ హాకీ ఫీల్డ్, ఎల్.బి.స్టేడియంలో స్క్వాష్ కోర్టు, నేచురల్ ఫుట్‌బాల్ ఫీల్డ్ అభివృద్ధి, సింథటిక్ ట్రాక్, గచ్చిబౌలిలో హాకీ గ్రౌండ్ నవీకరణ, నల్గొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణాలకు రూ.100 కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రి మాండవీయను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే క్రీడా వసతుల మెరుగుకు అన్నివిధాలా కృషి చేస్తోందని... కేంద్ర ప్రభుత్వం నుంచి తగిన సహకారం ఇవ్వాలని సీఎం కోరారు. 2036లో దేశంలో నిర్వహించే ఒలింపిక్స్‌లో కనీసం రెండు ఇవెంట్లు తెలంగాణలో నిర్వహించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు గతంలో మాదిరే రైలు ప్రయాణాల్లో ఛార్జీ రాయితీ ఇవ్వాలని సీఎం కోరారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (క్రీడలు) ఏ.పి.జితేందర్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కేంద్ర పథకాలు, కేంద్ర ప్రాయోజిత పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### 24న ఇందిరా పార్క్ వద్ద భవన నిర్మాణ కార్మికుల మహా ధర్నా గురించి లేబర్ కమిషనర్‌కు వివరించిన జేఎస్టీయూసీ నాయకులు





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 7:** తెలంగాణ రాష్ట్రంలో భవన నిర్మాణ అసంఘటిత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఈ నెల 24న హైదరాబాద్లోని ఇందిరాపార్కు వద్ద కార్మికులతో మహా ధర్నా నిర్వహించనున్నట్లు జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు గోలుకొండ రత్నం లేబర్ కమిషనర్ కు వివరించారు. ఈ రోజు హైదరాబాద్లోని లేబర్ కమిషనర్ కార్యాలయంలో సంబంధిత అధికారులను కలిసి వినతిపత్రం సమర్పించారు. జేఎస్టీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంజ గణేష్ అనంతరం మాట్లాడుతూ అరవై ఏళ్ల నిండిన కార్మికులకు లేబర్ కార్డులు కొనసాగించాలని, 60 ఏళ్లు నిండిన వారికి నెలకు ఐదువేల రూపాయల ఫించన్ ఇవ్వాలని, అసంఘటిత కార్మికులకు నెలలో కనీసం పది రోజుల పని దినాలు కల్పించాలని, ప్రమాదంలో మరణించిన కార్మికులకు 10 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, సహజ మరణం చెందిన వారికి 5 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలనే డిమాండ్లతో మహాధర్నా నిర్వహించనున్నామని, కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జై స్వరాజ్ పార్టీ జాతీయ కార్యదర్శి ఆర్ ఎస్ జే థామస్, జేఎస్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి మాటూరి కృష్ణ మోహన్, ఫోర్త్ డివిజన్ ప్రధాన కార్యదర్శి తప్పెట్ల జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

### చర్లపల్లి డివిజన్‌లో డిసి జగన్ ఏఎల్ఓల టీముల పనితీరు పరిశీలన


### సీజనల్ వ్యాధులపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి

**చర్లపల్లి,జూన్ 7,(నవభూమి న్యూస్):** మలేరియా సిబ్బంది పనితీరును సోమవారం చల్లపల్లి డివిజన్లోని ఇండస్ట్రియల్ కాలనీలో డిసి జగన్ పరిశీలించి సీజనల్ వ్యాధులపై మలేరియా సిబ్బంది అవగాహన కల్పిస్తుంది లేనిది అడిగి తెలుసుకున్నారు.డిసి జగన్ మాట్లాడుతూ మలేరియా సిబ్బంది వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున సిబ్బంది ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించి ఇంటి యజమాలకు అవగాహన కల్పిస్తూ లార్వా నిలువలను తొలగిస్తూ అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ డి. రమేష్ పాల్గొని మలేరియా సిబ్బంది వీధుల నిర్వహణపై డిసీకి వివరించారు. కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ మలేరియా సిబ్బంది పాల్గొన్నారు



# తెలంగాణలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన ఫిల్మ్ స్టూడియో

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ప్రముఖ సినీ నటుడు అజయ్ దేవగన్
- యానిమేషన్, వీఎఫ్ఎక్స్ స్టూడియోల ఏర్పాటుకు సంసిద్ధత









**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 7:** తెలంగాణలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన ఫిల్మ్ స్టూడియో ఏర్పాటుకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి ప్రముఖ సినీ నటుడు అజయ్ దేవగణ్ విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన అధికారిక నివాసంలో అజయ్ దేవగణ్ సోమవారం కలిశారు. ఈ సందర్భంగా సినీ నిర్మాణంలో కీలకమైన యానిమేషన్, వీఎఫ్ఎక్స్ స్టూడియో, ఏఐ, ఇతర సదుపాయాలతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన స్టూడియో నిర్మాణాన్ని తెలంగాణలో ఏర్పాటు చేసేందుకు అవకాశం కల్పించాలని అజయ్ దేవగణ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ స్థాయి స్టూడియో నిర్మాణంతో పాటు సినీ పరిశ్రమలో వివిధ విభాగాలకు అవసరమైన నిపుణులను అందుబాటులోకి తెచ్చేందుకు నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసేందుకు అజయ్ దేవగణ్ సంసిద్ధత వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధికి తాము తీసుకుంటున్న చర్యలను, వివిధ రంగాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను సీఎం రేవంత్ రెడ్డి అజయ్ దేవగణ్‌కు వివరించారు. తెలంగాణ రైజింగ్‌కు సంబంధించి మీడియా, సినిమా రంగాలకు ప్రచారకర్తగా ఉంటానని అజయ్ దేవగణ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియజేశారు. సమావేశంలో ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, కేంద్ర పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

# మానవీయ కోణంలో భూ సమస్యలకు పరిష్కారం చూపాలి

- రెవెన్యూ, అటవీ అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**హైదరాబాద్లి నవభూమి ప్రతినిధి జూలై 7:-** పేద ప్రజలు దశాబ్దాల కాలంగా సాగు చేసుకుంటున్న భూములపై వారికి హక్కులు కల్పించే విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు.డాక్టర్ బి. ఆర్, అంబేద్కర్ సచివాలయంలో సోమవారంనాడు నల్గొండ జిల్లా న్యా న సాగర్ నియోజకవర్గంలో భూ సమస్యలపై మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి కె. జానా రెడ్డి, న్యా న సాగర్ శాసన సభ్యులు కె. జయవీర్ రెడ్డి, రెవెన్యూ శాఖ సెక్రటరీ డి ఎస్.లోకేష్ కుమార్, నల్గొండ కలెక్టర్ ఐలా త్రిపాఠి, అదనపు చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ చిన్న చిన్న సమస్యలను సాకుగా చూపించి సమస్యలను జఠిలం చేయవద్దని అటవీశాఖ అధికారులకు సూచించారు. న్యా న సాగర్ నియోజకవర్గంలో 40-50 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న భూములపై గిరిజనులకు హక్కులు కల్పించడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అయితే వివిధ నిబంధనలు చూపుతూ ఆ భూములు అటవీశాఖకు చెందినవని అటవీ అధికారులు కొర్రీ వేస్తున్నారని అన్నారు. ఈ అంశంపై రెవెన్యూ , ఫారెస్ట్ విభాగాలు సమన్వయంతో పనిచేసి వీలైనంత త్వరగా పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# హకీమ్ పేట్ స్పోర్ట్స్ స్కూల్‌కు బస్సు సర్వీస్ పునరుద్ధరణ

- క్రీడా మంత్రి ఆదేశంతో అధికారుల సత్వర చర్యలు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 7:** తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాల హకీంపేట కు బస్సు సర్వీసు పునరుద్ధరణ జరిగింది. స్పోర్ట్స్ స్కూల్ రోయింగ్ విద్యార్థి క్రీడాకారులు ప్రతిరోజు ప్రాక్టీస్ చేసుకోవడానికి హుస్సేన్ సాగర్ రాకపోకలు చేస్తుంటారు. ఉదయం ఐదు గంటలకు స్పోర్ట్స్ స్కూల్ నుంచి ప్రారంభమై హుస్సేన్ సాగర్ వాటర్ స్పోర్ట్స్ ట్రైనింగ్ సెంటర్ రోయింగ్ వద్దకు చేరుకొని శిక్షణ అనంతరం మరి తిరిగి 9:30 కు పాఠశాలకు చేరుకోవాలి. 9 45 నుండి వారికి క్లాసులు ప్రారంభమవుతాయి. గత ఐదు సంవత్సరాల క్రితము స్పోర్ట్స్ స్కూల్ కు చెందిన బస్సు పాడైపోయింది. దానిని రిపేరింగ్ చేయించక లేదా ప్రైవేటు బస్సు వారి కోసం ఏర్పాటు చేయక విద్యార్థులు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎన్నోసార్లు ఈ విషయాన్ని గత ప్రభుత్వంలో మంత్రులకు అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయింది. ఇటీవల క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి హకింపేట్ స్పోర్ట్స్ స్కూల్‌ను సందర్శించగా పలువురు విద్యార్థులతో పాటు స్పోర్ట్స్ స్కూల్ అధికారులు మంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. స్పందించిన క్రీడా శాఖ మంత్రి వెంటనే బస్సును పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. స్పోర్ట్స్ అథారిటీ ఎండి సోనీ బాలాదేవి ఆర్టీసీ అధికారులతో మాట్లాడి ఆర్టీసీ బస్సును శిక్షణ నిమిత్తం వారికి కేటాయించే విధంగా చర్యలు తీసుకున్నారు.

దీనితో ప్రతినిత్యం బస్సు కోసం హకీంపేటలో హుస్సేన్ సాగర్ వద్ద పడి కాపులు కాసే విద్యార్థుల సమస్యకు తెరపడింది.

## అల్వాల్ నూతన సిఐని కలిసిన జేఏస్ నాయకులు



అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూలై 6: ఇటీవల అల్వాల్ సీఐగా పదవి బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగా మర్యాదపూర్వకంగా చేసిన జేఏసీ నాయకులు సురేందర్ రెడ్డి అనిల్ రాజ్

## జై స్వరాజ్ పార్టీ కొడుమూరు నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా ప్రకాష్ రాజు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 7:** జై స్వరాజ్ పార్టీ కర్నూలు జిల్లాలోని కొడుమూరు నియోజకవర్గ కోఆర్డినేటర్ గా నియోజకవర్గంలోని బెలగల్ గ్రామానికి చెందిన ఎం. ప్రకాష్ రాజును ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు కాసాని శ్రీనివాసరావు గౌడ సోమవారం నియమించారు. తనను జై స్వరాజ్ పార్టీ కొడుమూరు నియోజకవర్గ కోఆర్డినేటర్ గా నియమించిన జాతీయ అధ్యక్షుడు కాసాని శ్రీనివాసరావు గౌడ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ వారణాసి మురళి కృష్ణ, కర్నూలు జిల్లా అధ్యక్షుడు మనీంద్రా బాబు తదితరులకు రాజు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నిర్మాణం కోసం తన శక్తి మేరకు కృషి చేస్తానని ఆయన చెప్పారు.

## రామచంద్రరావును కలిసి శుభాకాంక్షలు తెలిపిన భాస్కర్ రెడ్డి



**కూకట్‌పల్లి, జూలై 7, (నవభూమి ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షుడిగా ఎంపికైన రామచంద్రరావుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానందనగర్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకుడు భాస్కర్ రెడ్డి సోమవారం ఆయన నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా రామచంద్రరావును పుష్పగుచ్చంతో సత్కరించి, శాలువా కప్పి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రామచంద్రరావు పార్టీ పటిష్టత కోసం అంచెలంచెలుగా ఎదిగి, రాష్ట్ర అధ్యక్షుడిగా నియామకం పొందినందుకు ఆనందంగా ఉందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని వెల్లడించారు.

# బీసీ డి గ్రూప్ నుంచి బీసీ ఏ గ్రూప్‌కు ముదిరాజ్‌లను మార్చాలి

■ పులి దేవేందర్ ముదిరాజ్ డిమాండ్

**హైదరాబాద్, జూలై 7 (నవభూమి ప్రతినిధి):** ముదిరాజ్ పోరాట సమితి ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో, ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ బీసీ రిజర్వేషన్ల విభజనపై కీలక డిమాండ్ చేశారు.

ప్రస్తుతం బీసీ డి గ్రూప్‌లో ఉన్న ముదిరాజ్‌లను బీసీ ఏ గ్రూప్‌కు తరలించాలని డిమాండ్ చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని కోరారు. కామారెడ్డిలో ఇచ్చిన డిక్లరేషన్లను అమలు చేయకపోతే వచ్చే స్థానిక ఎన్నికల్లో ముదిరాజ్‌ల రాజకీయ సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు.

**ప్రభుత్వానికి విజ్ఞప్తి:**

"ముదిరాజ్‌ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని నిరూపించాలి. రిజర్వేషన్ హామీ అమలు కాకపోతే ముదిరాజ్‌లలో తీవ్ర అసంతృప్తి నెలకొంటుంది," అని పులి దేవేందర్ ముదిరాజ్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను గౌరవించి అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

**ఉపసంహారంలో నాయకుల ప్రాతినిధ్యం:**

ఈ సమావేశంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర నేతలు మహేష్, రంజిత్, శేఖర్, కరుణాకర్, శ్రీనివాస్, వంశీ, రమేష్ తదితరులు పాల్గొని తమ వాణిని వినిపించారు. ముదిరాజ్ సమాజానికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు.

# డా. యోబుకు హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ పురస్కారం

- ■ డా.యోబు వ్యూహాత్మక నిర్వహణ సామర్థ్యాలు ఆసుపత్రిని ఒక ఉన్నత స్థాయికి చేర్చాయి
- ■ ఆయన నాయకత్వంలో ఆసుపత్రి సేవలు, స్థాయి, స్ఫూర్తి పెరిగాయి
- ■ రామ్‌దేవరావు ఆసుపత్రి సీఈఓగా దార్శనిక నాయకత్వ ప్రదర్శన







**కూకట్‌పల్లి, జూలై 6, (నవభూమి ప్రతినిధి):** ప్రభుత్వ అనుబంధ స్వచ్ఛంద సంస్థ యాక్ట్ నౌ ప్రతిష్టాత్మక పయనీర్ ఇన్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ అవార్డు'ను డా. ఎన్. యోబుకు ప్రదానం చేసింది. డా. ఏ.పీ.జే. అబ్దుల్ కలాం జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకల సందర్భంగా హైటెక్స్‌లో జరిగిన కార్యక్రమంలో ఈ పురస్కారం అందజేశారు. గ్రేట్‌నెస్, అణగారిన వర్గాల సేవ కోసం కృషి చేస్తున్న యాక్ట్ నౌ సంస్థ, డా. యోబును సన్మానించడం పట్ల తమ ఆనందాన్ని వ్యక్తం చేసింది. గైనకాలజీ, ప్రసూతి శాస్త్రంలో విశిష్ట నాయకుడిగా, మహిళల ఆరోగ్య పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్న వ్యక్తిగా డా. యోబుకు ఈ పురస్కారం లభించింది. రామ్‌దేవరావు ఆసుపత్రి సీఈఓగా డా. యోబు దార్శనిక నాయకత్వాన్ని ప్రదర్శించారు. వైద్య రంగంలో ఆయన సాధించిన విజయాలు, వ్యూహాత్మక నిర్వహణ సామర్థ్యాలు ఆసుపత్రిని ఒక ఉన్నత స్థాయికి చేర్చాయని నిర్వాహకులు తెలిపారు. ఆయన నాయకత్వంలో ఆసుపత్రి సేవలు, స్థాయి, స్ఫూర్తి పెరిగాయని, రోగి కేంద్రక సంరక్షణ, నైతిక పాలనకు ఆసుపత్రి ఒక ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. డా. యోబు అందించిన వారసత్వం, ఆరోగ్య సంరక్షణ బృందాలకు సాధికారత కల్పించడం, వ్యవస్థలను క్రమబద్ధీకరించడం, కరుణ, ఆవిష్కరణల సంస్కృతిని పెంపొందించడం ద్వారా గుర్తించబడుతుంది. ఒక నిజమైన మార్గదర్శకుడిగా, ఆయన నాయకత్వం వైద్యం, పరిపాలన అనే రెండు రంగాలను కలిపిందని ప్రశంసించారు. ఆసుపత్రి రంగంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పడానికి ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా కొనియాడారు. డా. ఎన్. యోబుకు ఈ అవార్డు రావడం పట్ల పలువురు ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఈ అవార్డు రావడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని, ముందు మరింత సేవ చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# అల్లాపూర్‌లో ప్రజాసమస్యలపై బీజేపీ సమీక్ష

- ■ ప్రభుత్వ వైఫల్యాలపై ఈటెల దృష్టికి తీసుకెళ్తాం
- ■ బీజేపీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపు
- ■ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు

**కూకట్‌పల్లి, జూలై 7, (నవభూమి ప్రతినిధి):** అల్లాపూర్ డివిజన్ పరిధిలోని కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు బీజేపీ సంస్థాగత అంశాలపై ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు పులిగొల్ల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు, బస్తీ కమిటీ ప్రతినిధులు%ి% రోడ్లు, డ్రైనేజీలు అధ్వాన్నావస్థలో ఉన్నాయని వడ్డేపల్లి క వివరించారు. నూతన కమిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని, కొత్త బోర్వెల్లు వేయించాలని, స్మశానవాటికల అభివృద్ధిపై దృష్టిపెట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ%ి%రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ఈ అంశాలను బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పార్టీ కార్యకర్తలందరూ సమిష్టిగా కృషి చేసి, బీజేపీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ





సమావేశంలో డివిజన్ అధ్యక్షుడు విజయ్, నాయకులు వెంకటరామిరెడ్డి, మోహన్ గౌడ్, శర్మ, శ్రావణ్, అంకిత్ సింగ్, స్థానికులు, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని పూల బోకేతో సన్మానించిన శంషాబాద్ కాంగ్రెస్ నాయకులు



**శంషాబాద్-నవభూమి:** ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ కళాశాలలో జరిగిన వనమ హెూత్సవ కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డిని శంషాబాద్ కు చెందిన కాంగ్రెస్ నాయకులు సోమవారం పూలబోకే ఇచ్చి సన్మానించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్ టిపిసిసి ఎస్సీ విభాగం ఉపాధ్యక్షుడు జై నరేందర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక మొహర్రం: మొహర్రం వేడుకలో పరమేశ్వర్ రెడ్డి

### ఓల్డ్ రామంతాపూర్‌లో పీర్లకు దట్టీల సమర్పణ



**ఉప్పల్ -నవభూమి:** త్యాగానికి ప్రతీక మొహర్రం అని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు. మొహర్రం సందర్భంగా ఓల్డ్ రామంతాపూర్ లో పీర్లకు దట్టీలు కట్టారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీర్ల పండుగ మతసామరస్యానికి ప్రత్యేకంగా నిలిచే పండుగని హిందూ ముస్లింలు సోదర భావంతో అత్యంత వైభవంగా జరుపుకుంటారన్నారు. ప్రేమ,త్యాగం,శాంతి సందేశాన్ని తెలిపే మొహర్రం ప్రపంచ మానవాళికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి తోఫిక్, రఫీక్, జలీల్ పాష,పూస సత్తయ్య, వల్లపు శ్రీకాంత్ యాదవ్, ముస్తక్, ఉపేందర్ రెడ్డి, గరిక సుధాకర్, గంగా పుత్ర భాస్కర్, సామ్యూల్ సత్యనారాయణ, నామ్ రాజి రెడ్డి,సతీష్ గౌడ్, ముత్యాల బాబు సీమాకాండ్ల జంగయ్య భాస్కర్,అరుణ్ సాయి, నాగరాజ్,రాంచందర్, కషమొల్ల శంకర్,సచిన్,శగా శ్రీధర్ శంకర్ గౌడ్ నాగమల్లయ్య,చింటు, మామిండ్ల మల్లేష్ యాదవ్ కన్నా యాదవ్,హరీష్ రెడ్డి, జిమ్ సందీప్,అది నారాయణ, సలీమ్, సంతు, నరేష్ రెడ్డి,ఎండీ షాఫీక్, ఎండీ అతిక్,తదితరులు పాల్గొన్నారు

# విత్తన సేకరణలో ప్రథమ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

### బహుమతి అందజేసిన ఎమ్మెల్యే జారే

**అశ్వారావుపేట జూలై 7 నవభూమి:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాలల్లో విత్తన సేకరణ చాలెంజ్ నిర్వహించారు ఇందులో భాగంగా అశ్వరావుపేట కాంప్లెక్స్ పరిధిలో నిర్వహించిన విత్తన సేకరణ చాలెంజ్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 20 కేజీల విత్తనాలను సేకరించి సముదాయ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు పాఠశాల స్థాయిలో అధికంగా విత్తనాలు సేకరించి ఏడవ తరగతి చదువుతున్న రామ సత్య సతీష్ ప్రథమ స్థానంలో నిలి చాడు. సోమవారం పాఠశాలలో నిర్వహించిన వన మహెూత్సవ కార్యక్రమంలో ఈ విద్యార్థి కి స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ బహుమతిని అందించారు.

# ప్రతి ఒక్కరు విద్యావంతులు కావాలి

- ఎస్బిఐ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ జాతీయ అధ్యక్షులు పి నరసింహ
- జ్ఞానమాల నిర్వహించడం పట్ల అభినందనలు

**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూలై 6:** మహనీయులు అడుగుజాడల్లో సమ సమాజం ముందుకు సాగాలంటే ప్రతి ఒక్కరూ విద్య ద్వారానే విజ్ఞానం పొందుతారని విజ్ఞానం ద్వారానే ప్రతి ఒక్కరికి గుర్తింపు వస్తుందని ఎస్బిఐ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ జాతీయ అధ్యక్షులు విశ్రాంత ఏజీఎం పి నరసింహ చెప్పారు . ఆదివారం అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారం 133 డివిజన్ కౌకూర్ లో జై భీమ్ సేన ఫైట్ ఫర్ రైట్స్ ఆధ్వర్యంలో 76 వ వారం జ్ఞానమాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ముందుగా మహనీయులైన విశ్వరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా జ్ఞానమాల నిర్వహణ కమిటీ సభ్యులు ముఖ్య అతిథిగా హాజరైన పి నరసింహను మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో ప్రతి ఒక్కరికి విద్య అవసరమని విద్య ద్వారానే ప్రతి ఒక్కరు విజ్ఞానవంతులు అవుతారని దానిద్వారా ప్రతి ఒక్కరి కుటుంబం సమాజం బాగుపడుతుందని చెప్పారు. ఇప్పటినుండి విద్యార్థి విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగే విధంగా వారిని ప్రోత్సహించి అండగా నిలిస్తే మంచి ఫలితాలు వస్తాయని అని చెప్పారు. అణగారిన సమాజం నుండి విద్యావంతులు కావాలని దానికోసం ప్రత్యేక శిక్షణను కౌకుల్లో ఏర్పాటు చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు . జ్ఞానమాల నిర్వహణ పట్ల ఆయన కమిటీ సభ్యులను అభినందించారు . కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఆస శ్రీరాములు. (జేబీఎస్) సలహాదారులు జిపి శ్యామ్ రావు. పేరుపల్లి రాజేష్. మహనీయులకు పూల మాలంకరణ చేసి గౌరవ డాక్టర్ బాబు జగజీవన్ రామ్ గారి వర్ధంతి రోజు పురస్కరించుకొని .దళిత జాతుల అభ్యున్నతి కొరకు ఆయన చేసిన సేవలను కొనియాడా రు కార్యక్రమంలో దళిత రత్న పోతరాజు శ్రీనివాస్.( జేబీఎస్) ఉపాధ్యక్షుడు గుమ్మడి బాల్ నరసింహ. కోశాధికారి మేకల రమేష్

బత్తుల దుర్గా దాస్. డిఎల్ సర్ వేస్. ఆర్ వీరన్ కుమార్. వై రవి. రవి కాప్లే .ఆస శ్రవణ్ కుమార్. మహిళా అంబేద్కర్ నాయకురాలు శ్రీమతి జక్కుల భాగ్యమ్మ. డి నాగమణి .డీ జయమ్మ. కే పద్మిని. బీ మాల. మొదలగువారు పాల్గొని. జై భీమ్ నినాదాలతో. ఘనంగా నివాళులు అర్పించారు.

**యాప్రాల్‌లో 77వ వారం జ్ఞానమాల**

యాప్రాల్ అంబేద్కర్ సంఘ ఆధ్వర్యంలో 77వ జ్ఞాన మాల కార్యక్రమం విజయవంతముగా సాగింది ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు చైర్మన్ ఎర్రోళ్ల పెంటయ్య రాచ దయానంద్ ఎర్రోళ్ల నర్సింగ్ రావు బుర్కా కృష్ణ వైఫై నరసింహ ఎం యాదగిరి ఆలూరి రామచందర్ ఏపీ బాబు డివై కృష్ణ సంఘ అధ్యక్షులు చిర్రా మహేష్ కుమార్ సెక్రటరీ బుర్కా ప్రేమ్ కుమార్ కొత్త ట్రెజరర్ ప్రవీణ్ కుమార్ మాల రాజు రాచ రవి రామగల సురేష్, గాలం కృష్ణ కీసరి బాల నరసింహ,రామకృష్ణ బాతు, రాము, మహిళా నాయకులు పాల్గొన్నారు తర్వాత భారత మాజీ ప్రధాని బాబు జగజీవన్ రామ్ గారి 36వ వర్ధంతి సందర్భంగా ఆయన ఫోటోకు పూలమాలలు సమర్పించి సంఘ సభ్యులు నివాళు లు అర్పించారు ఈ కార్యక్రమాలలో పాల్గొన్న వారందరికీ సంఘము తరపున ధన్యవాదములు తెలియజేసారు.

**అంబేద్కర్ ఆలోచన విధానంలో ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలి**

**లోతుకుంటలో 122 వ వారం జ్ఞానమాల**

అంబేద్కర్ ఆలోచన విధానంలో ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలని సీనియర్ జర్నలిస్ట్ అస శ్రీరాములు కోరారు ఆదివారం కంటోన్మెంట్ అల్వాల్ సరిహద్దులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద 122 వ జ్ఞానమాల కార్యక్రమం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. అంబేద్కర్ ఆలోచన విధానంతో ప్రతి ఒక్కరు పని చేయాలని ఆయన కోరారు .


**ఆనంద్ బాగ్‌లో 200 వ వారం జ్ఞానమాల**

విశ్వ రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలోని ఆనంద్ బాగ్ చౌరస్తాలో 200 వ వారం జ్ఞానమాల కార్యక్రమాన్ని ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కో లిపాక రామ్ మోహన్ , రాజయ్య , అడ్వి బాను ప్రకాష్ ఏకాంబరం రమేష్ ప్రసాద్ ( డాలర్) సద్గుణ రావు నర్మెట నర్సింలి,దుర్గా ప్రసాద్,డ్రా రా మకృష్ణ, త్యాగ రాజ్ లు పాల్గొన్నారు.



















# భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్



**ఉప్పల్ -నవభూమి:** 52 లక్షల రూపాయల వ్యయంతో శ్రీరాఘవేంద్ర నగర్ లోని నాలుగు వీధుల్లో రాజీవ్ నగర్ లో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీ రాఘవేంద్ర నగర్ లో నెలకొన్న మంచినీటి సమస్యను కూడా తొందరలోనే పరిష్కరిస్తామని తదనంతరం సిమెంటు రోడ్లు కూడా వేయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.చాలాకాలంగా ఉన్న భూగర్భ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యేకి కార్పొరేటర్ కు స్థానిక బస్తీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సిరాజ్,బారాస నాయకులు,కార్యకర్తలు శ్రీ రాఘవేంద్ర నగర్ కాలనీవాసులు,రాజీవ్ నగర్ కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,

# నోట్ బుక్స్ పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ -నవభూమి:** వాసవి మిత్రమండలి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆధ్వర్యంలో దాతల సహకారంతో చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో రాత పుస్తకాల (నోట్ బుక్స్ )పంపిణీ నిర్వహించాము ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెద్ది నాగరాజ్ గుప్తా ప్రధాన కార్యదర్శి రెబెల్లి శ్రీనివాస్ గుప్తా,కోశాధికారి రాముని తిరుమలేష్ గుప్తా, కార్యనిర్వాక కార్యదర్శి గంప కృష్ణ గుప్తా,సహకరించిన దాతలు పెద్ది నాగరాజు గుప్తా, అమర కృష్ణ గుప్తా,అనుములు నర్సింగ్ రావు గుప్తా,బచ్చు నగేష్ గుప్తా,రాయల శ్రవణ్ కుమార్ గుప్తా,రాయికంటి ముత్యాల గుప్తా,ఉప్పల శ్రీనివాస్ గుప్తా,చందా సంతోష్ గుప్తా,కూర శ్రీనివాస్ గుప్తా, ఎనిశెట్టి మురళి గుప్తా,విబివి కృష్ణ గుప్తా,వైవియు నాగేశ్వరరావు గుప్తా,మాచర్ల హనుమంతరావు గుప్తా,లింగా రామచంద్ర గుప్తా,చంద్రగిరి తారకేశ్వర్ గుప్తా,బెల్దే భగవాన్ గుప్తా,దిడిగం కైలాసం గుప్తా, రాయల సంతోష్ గుప్తా,అర్థం శ్రీనివాస్ గుప్తా,జగ్గయ్య, బాలలింగం గుప్తా,రాజూరి జగదీష్ గుప్తా,బిల్దే నాగరాజు గుప్తా,సముద్రాల హరినాథ్ గుప్తా,ఉపాధ్యక్షులు తాటి శ్రీనివాస్ గుప్తా,కార్యదర్శి బాచెల్లి నవీన్ గుప్తా,కార్యవర్గ సభ్యులు మిర్యాల అరుణ్ గుప్తా,సభ్యులు కండే శివగుప్త కూర శ్రీనివాస్ గుప్తా,నాయకులు డప్పు గిరిబాబు,మహేష్ గౌడ్,బోడిగే రాజు,ఎనికిరాల నర్సింహా, బాలరాజు,రవి ప్రధానోపాధ్యాయురాలు నందిని పాల్గొన్నారు,

## అప్రమత్తతే రక్ష

**భువనగిరి-నవభూమి:** వర్షాకాలం ప్రారంభం కావడంతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. పొలాలను ట్రాక్టర్లతో దమ్ము చేసి వరినాట్లు వేస్తారు. చాలా మంది డ్రైవర్లు అనుభవం లేకపోవడం, కనీస జాగ్రత్తలు పాటించకపోవడంతో ట్రాక్టర్లతో పొలాలను దున్నే స మయంలో ప్రమాదాలకు గురవుతున్నారు.

# బీసీల పక్షాన నిలబడేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే

■ కూకట్‌పల్లి యువ కాంగ్రెస్ నేత గాదె శివ చౌదరి



**కూకట్‌పల్లి, జూలై 7, (నవభూమి ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు న్యాయం జరిగేలా ధైర్యంగా, గర్వంగా ముందడుగు వేసిన పార్టీ కాంగ్రెస్‌నేనని కూకట్‌పల్లి యువ కాంగ్రెస్ నేత గాదె శివచౌదరి తెలిపారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ... గతంలో 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో బీసీలకు వారి జనాభా నిష్పత్తికి తగిన న్యాయం జరగలేదన్నారు. కాగా, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల ఆకాంక్షలను గమనించి రాష్ట్రవ్యాప్తంగా కుల గణన సర్వే చేపట్టారని తెలిపారు. దేశంలో ధైర్యంగా కులగణన సర్వే నిర్వహించి దాని ఫలితాలను బహిరంగంగా ప్రకటించిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డేనని పేర్కొన్నారు. గతంలో బీసీల జాబితా నుంచి తొలగించిన 26o1 ఉప కులాలను జాబితాలోకి చేర్చాలని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పినా అమలు చేయలేకపోయారని గుర్తుచేశారు. కానీ రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రస్తుత ప్రభుత్వం వాటిని చేర్చే దిశగా చర్యలు చేపట్టిందన్నారు. గత బీఆర్ఎస్ హయాంలో నిర్వహించిన ఇంటింటి కుటుంబ సర్వే ఫలితాలు ఇంతవరకు బహిర్గతం చేయలేదని, దీంతో ప్రజాధనం వృథా అయిన దాఖలాలు ఉన్నాయని విమర్శించారు. ఇప్పటి ప్రభుత్వం మాత్రం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను శాసనసభలో ఆమోదించిందని, ఇప్పుడు కేంద్ర బీజేపీ ఆమోదం కోసం ఎదురు చూస్తున్నామని తెలిపారు. ఆమోదం లభించిన వెంటనే అమలు జరిగి బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా బీసీలకు న్యాయం చేయాలంటే కేంద్ర బీజేపీ కూడా రిజర్వేషన్ బిల్లు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ, ఎస్సీ వర్గాల అభివృద్ధికి అన్ని పార్టీలు కాంగ్రెస్‌తో చేతులు కలపాలని ఆయన కోరారు

# ఉప్పల్‌లో మహంకాళి బోనాలు 31న

■ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో భారీగా ఏర్పాట్లు

■ ఆలయ కమిటీ ఛైర్మన్ తెల్కల మోహన్ రెడ్డి, ఈఓ వీరేశం



**ఉప్పల్ -నవభూమి:** ఉప్పల్ లో మహంకాళి అమ్మవారి బోనాలు ఈ నెల 31న నిర్వహించాలని ఆలయ కమిటీ తీర్మానించింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోని ఉప్పల్ లోని మహంకాళి అమ్మవారి ఆలయ కమిటీ సమావేశం సోమవారం జరిగింది. కమిటీ తీసుకున్న నిర్ణయాలను ఆలయ కమిటీ ఛైర్మన్ తెల్కల మోహన్ రెడ్డి ప్రకటించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉప్పల్ లో తొలిసారిగా మహంకాళి అమ్మవారి బోనాలను ఈ నెల 31న నిర్వహించాలని నిర్ణయించినట్టుగా తెలిపారు. బోనాలకు కావాల్సిన ఏర్పాట్లను కూడా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ చేస్తుందన్నారు. భక్తులకు కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తామన్నారు. సమావేశంలో ఈవో వీరేశం, కమిటీ ప్రతినిధులు మాశెట్టి రాఘవేందర్,గుమిడెల్లి కృష్ణ,అలుగుల్ల అనిల్ కుమార్,మేనంపల్లి ఆండాళు ,,దేవాలయ అర్చకులు నవీన్ కుమార్ శర్మ,బికుమళ్ల అంజయ్య గుప్తా,చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి,మేనంపల్లి శ్రీశైలం,నరేష్ ముదిరాజ్ ,తలారీ నర్సింగ్,తలారీ వెంకటేష్,గుమిడేలి రాజు వివిధ కులసంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారంతో అనాథ విద్యార్థినికి ఆర్థిక సాయం




**కుత్బుల్లాపూర్ - జూలై 7:(నవభూమి ప్రతినిధి)** హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం దాత గంజి శివ రామకృష్ణ సహకారంతో గీతం కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపిసి చదువుతున్న విద్యార్థినికి ప్రవళికకు రు 10,000/- రూలి ఆర్థిక సహాయం అందించినట్లు ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ తెలిపారు.రవి నాయక్ మాట్లాడుతూ ప్రవళిక తండ్రి అనారోగ్యంతో చనిపోవడంతో తల్లి మతిస్థిమితి సరిలేనందున ఇల్లువదిలి వెళ్ళిపోయింది. పిల్లల ఆలన పాలన సుజా తపిల్లల నానమ్మ చూసుకుంటుంది సుజాతకి కొంత కాలంగా అనారోగ్య బారినపడి ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. ఇద్దరు పిల్లలకు గత 3 సంవత్సరాల నుంచి ట్రస్ట్ ద్వారానే విద్యకు దూరం కాకుండా దాతలు సహకారంతో ఆర్థిక సహాయం అందజేస్తున్నాము. ప్రవళిక కాలేజీకి సంబంధించిన మొత్తం ఫీజులు 23,000/- రూ మొదట విడతలో 10,000/- రూ ట్రస్టు ద్వారా ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో శంకర్ గోవింద్, లక్ష్మారెడ్డి, రాకేష్ లు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి



**నాగారం, జులై7,(నవభూమి న్యూస్):** ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి చెందిన సంఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగారం మున్సిపాలిటీ సత్యనారాయణ కాలనీ జూడియో ముందు చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నారపల్లికి చెందిన షేక్ బాసిత్ (37) స్నేహితుడు స్వామీ (32) తో కలిసి నారపల్లి నుంచి పనుల నిమిత్తం నాగారం వెళ్లే రహదారిలో వెళ్ళుతుండగా సత్యనారాయణ కాలనీ వద్దకు రాగానే వాహనం అదుపుతప్పి కింద పడడంతో వెనుక నుంచి వస్తున్న లారీ ముందు టైర్ ఎక్కడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, వెనుక ఉన్న స్వామికి స్వల్ప గాయాలు అయ్యాయి. నాగారం నుంచి యమ్నంపేట్ వరకు రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డు పనులు జరుగుతున్నాయి. ఈ రోడ్డు పనులు నత్తనడకగా చేయిస్తున్న కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోనే వ్యక్తి మృతి చెందాడని స్థానిక కాలనీవాసులు రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. ఉన్నతాధికారులు వచ్చేవరకు నిరసన కొనసాగిస్తామని వాహనాలను కదలనివ్వకుండా రోడ్డుపై నిరసన చేపట్టారు. దీంతో కిలోమీటర్ వరకు ట్రాఫిక్ స్తంభించిపోయింది. కేసు నమోదు చేసుకున్న కీసర పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

# ఇంజనీరింగ్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని యూనివర్సిటీ రిజిస్ట్రార్‌కు ఎన్ఎస్‌యుఐ వినతి



**కూకట్‌పల్లి, జూలై 7, (నవభూమి ప్రతినిధి):** ఇంజనీరింగ్ కళాశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తున్న వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యుఐ నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు వెంకటస్వామి ఆన్న ఆదేశాల మేరకు రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ నాయకుడు రాకేష్, జేఎన్‌టీయూహెచ్ ఎన్ఎస్‌యుఐ నాయకులు సన్నీ ఇమాన్యుయేల్, సలీమ్‌లు కలిసి యూనివర్సిటీ రిజిస్ట్రార్ కె. వెంకటేశ్వరరావును సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...విద్యార్థుల నుండి అనవసరంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేకంగా గ్రీవెన్స్ సెల్‌ను ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ కార్యవర్గ సభ్యులు ప్రసాద్ నాయక్, రాంచరణ్, అరవింద్, పవన్, శివ, అభిషేక్, సృజన్, చరిత్, చేతన్, సిద్ధార్థ్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వెంచర్ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం



**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** మంగంపేట గ్రామంలోని సర్వే నెంబర్ 36లో బెస్ట్ వేంచర్ అనే సంస్థ నిర్మాణాలు చేపడుతుంది. ఈ సర్వే నెంబర్ జరుగుతున్న నిర్మాణ పనులు అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నారని గ్రామంలోనీ రామాలయ బూమికి అడ్డుగా దారినీ ఏర్పాటు చేస్తున్న గ్రామస్తులు పలుమార్లు పిర్యాదు చేసారు. ఎన్నిసార్లు పిర్యాదు చెసిన అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ ఐ కి వినతిపత్రం అందచేశారు. ఇట్టి విషయం పైన వెంచర్ యజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలని ఆ వినతిపత్రంలో పేర్కొనట్టు గ్రామస్తులు తెలిపారు.

# దివ్యాంగుల బ్రెష్ స్కూల్ ప్రారంభించాలి

## ఎంఈఓకి వినతి పత్రం అందజేత

**భద్రాచలం జూలై 7 నవభూమి ప్రతినిధి:** భద్రాచలంలోని బ్రష్ దివ్యాంగుల పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ సిబ్బంది దివ్యాంగుల డ్రెస్ స్కూల్ తెరిపించాలని ఎంఈఓ కి వినతిపత్రం అందించారు. 2025-26 విద్యా సంవత్సరం ప్రారంభమై విద్యాసంస్థలు విజయవంతంగా నడుస్తున్నందున కూడా ఈ విద్యా సంవత్సరంకుగాను బ్రష్ దివ్యాంగుల పాఠశాల ఇప్పటివరకు పున ప్రారంభించలేదు. కావున దివ్యాంగుల విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా ఉన్నదని కావున వారి విద్యాభివృద్ధికి దోహదపడుతూ, బ్రష్ యాజమాన్యంతో సంప్రదించి చర్చించి, పాఠశాలను పున ప్రారంభించాలని కోరుతూ ఉన్నత పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో స్కూలు అధ్యాపకులు తదితర సిబ్బంది పాల్గొన్నారు

# డంపింగ్ యార్డ్ విషయంలో రాజకీయాలు వద్దు

- పార్టీలకు అతీతంగా మండల ప్రజల ప్రయోజనమే ముఖ్యం
- ప్రాంతం తర్వాతే రాజకీయాలు, పార్టీలు
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్మల గోవర్ధన్ రెడ్డి



**పఠాన్‌చెరు - నవభూమి ప్రతినిధి-** డంపింగ్ యార్డ్ విషయంలో మేము రాజకీయాలకు అతీతంగా వ్యవహరిస్తున్నామని, ప్రజల ప్రయోజనమే మాకు ముఖ్యమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్మల గోవర్ధన్ రెడ్డి తెలిపారు. గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోని సిజిఆర్ ట్రస్ట్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, నల్లవల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ దోమడుగు శంకర్, జేఏసీ నాయకులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ విషయంలో మేము మొదటి నుంచీ రాజకీయాలకు అతీతంగా వ్యవహరిస్తున్నాం. డంపింగ్ యార్డ్‌ను అడ్డుకునే ప్రయత్నంలోనే ప్రజలకు సమాచారం అందించాం. ప్రస్తుతం నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) మద్రాసులో దాఖలైన పిటిషన్ నేడు విచారణకు వస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది," అని తెలిపారు.డంపింగ్ యార్డ్ విషయంలో మనమందరం కలిసికట్టుగా ఉండాలి. రాజకీయాలకు తావు లేకుండా ప్రజల హక్కులను కాపాడుకునే దిశగా సమష్టిగా పోరాటం కొనసాగించాలి అని తెలిపారు. వాట్సాప్ గ్రూపుల్లో అనవసరమైన పోస్టులు పెడితే, ప్రజల మధ్య భిన్నాభిప్రాయాలు కలుగవచ్చని హెచ్చరిస్తూ, అందరూ ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు, రవీందర్ రెడ్డి, భాస్కర్, సుధాకర్ రెడ్డి, బుచ్చయ్య, ప్రకాష్, వినోద్, అంజయ్య, శంకర్, పోచయ్య, పాల్గొన్నారు

# ఈఎస్ఐ కార్మికులకు పెండింగ్లో ఉన్న జీతాలు వెంటనే ఇవ్వాలి

- కలెక్టర్‌కు వినతిపత్రం
- ఈఎస్ఐ హాస్పిటల్ ముందు ధర్నా
- కార్మికులను పట్టించుకోని అధికారులు,కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి
- సిఐటియు నాయకులు నరసింహారెడ్డి




**పఠాన్‌చెరు - నవభూమి ప్రతినిధి-** రామచంద్రాపురం ఈఎస్ఐ హాస్పిటల్ లో పనిచేస్తున్న కార్మికులకు నాలుగు నెలలుగా పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే ఇవ్వాలని సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం ఈఎస్ఐ హాస్పిటల్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఈఎస్ఐ హాస్పిటల్ గౌరవాధ్యక్షులు నాయని నర్సింహారెడ్డి మాట్లాడుతూ ఈఎస్ఐ హాస్పిటల్లో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కింద పని చేస్తున్నటువంటి కార్మికులకు నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని ఈ విషయంపై కలెక్టర్, సూపరిండెంట్,లేబర్ కమిషనర్ కు అనేక సార్లు వినతి పత్రాలు ఇచ్చిన ఇప్పటికి పరిష్కారం కాలేదని అన్నారు.చాలీచాలని జీతాలతో పని చేస్తున్నటువంటి కార్మికులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉంది అని అన్నారు.కోట్ల రూపాయలు కార్మికుల ద్వారా ఈఎస్ఐ కార్పొరేషన్ కు నిధులు వస్తున్నప్పటికీ జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉండడం సిగ్గుచేటు అన్నారు.జీతాలు లేకపోవడంతో కార్మికులు అప్పుల పాలవుతున్నారని రోజువారి అవసరాలు కూడా తీర్చుకోలేని పరిస్థితుల్లో కార్మికులు ఉన్నారని అన్నారు.ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని వెంటనే జీతాలు ఇవ్వాలని లేదంటే విధులను బహిష్కరిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు జి.సురేష్, యాదయ్య, కార్మికులు లోకనాథ్, సంతోష, ప్రమీల, భాగ్యలక్ష్మి, సోనీ,లక్ష్మీ, పాల్గొన్నారు

# పద్మశ్రీ మంద కృష్ణ మాదిగకు జన్మదిన శుభాకాంక్షలు

- దరువు అంజన్నకు సన్మానం





**కూకట్‌పల్లి, జూలై 7, (నవభూమి ప్రతినిధి):** పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు సోమవారం డ్రీమ్‌ల్యాండ్ గార్డెన్‌లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పట్వారీ శశిధర్ మాదిగను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.తాజాగా తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ సలహాదారుగా నియమితులైన ప్రముఖ ఉద్యమకారుడు, ఓయూ జేఏసీ చైర్మన్, కాంగ్రెస్ నేత దరువు అంజన్నకు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ చేతుల మీదుగా ప్రత్యేక సన్మానం జరిగింది. ఈ సందర్భంగా పట్వారీ శశిధర్ అంజన్నను కూడా శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోర నాగేశ్వరరావు, బాబ్జి, లోకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. టీం పట్వారీ సయంగా ఏర్పాట్లు చేసిన ఈ వేడుక ఆనందోత్సాహాల మధ్య ముగిసింది.

# రాబోయే వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి : డప్పు రాజు



**పఠాన్‌చెరు - నవభూమి ప్రతినిధి-** నేడు వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని వైయస్సార్ అభిమానులను నాయకులను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ రాష్ట్ర నాయకులు డప్పు రాజు కోరారు. దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 78వ జయంతి సందర్భంగా పటాన్ చెరు నియోజకవర్గంలో బీరంగూడ చౌరస్తా రేపు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరుగుతుంది వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి స్పోక్ పర్సన్ ఆరే శ్యామల జయంతి వేడుకలలో హైదరాబాదులో నిర్వహించే ముఖ్య కార్యక్రమాలకు హాజరవుతూ నియోజకవర్గంలో రాష్ట్ర స్థాయిలో వైఎస్ఆర్ అభిమానులు నాయకులు ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రేమజంట ఆత్మహత్య... కేసు నమోదు... దర్యాప్తు చేస్తున్న పోలీసులు









**పఠాన్‌చెరు - నవభూమి ప్రతినిధి-** రామచంద్రాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని బండ్లగూడ బాలాజీనగర్ కాలనీలో ప్రేమ జంట ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటు చేసుకుంది. గత కొద్దికాలం నుండి ఆకుల ప్రవీణ్, డిగ్రీ చదువుతున్న యువతి రమ్య ప్రేమించుకుంటున్నారు. ప్రేమ వ్యవహారం తెలిసి పెద్దలు గతంలో మందలించగా సోమవారం రమ్య ఇంటికి వచ్చిన ప్రవీణ్ కాసేపు మాట్లాడుకుని కత్తితో దాడి చేసి ప్రవీణ్ సైతం ఆత్మహత్య చేసుకోగా రమ్య రక్తపుమడుగుల్లో కొట్టుమిట్టాడుతూ అక్కడికక్కడే మృతి చెందింది. కొన ఊపిరితో ఉన్న ప్రవీణ్‌ను ఆస్పత్రికి తరలించారు. రమ్య మెడపై కత్తితో దాడి చేసిన అనంతరం ప్రవీణ్ ఆత్మహత్య చేసుకున్నాడా లేదా ఇద్దరు ఆత్మాహత్యకు పాల్పడ్డారా అని తెలియాల్సి ఉంది. రామచంద్రాపురం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టి విచారిస్తున్నారు.

# జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో అబ్దుల్ అజీజ్‌కి సన్మానం

**బూర్గంపాడు జులై 7 నవభూమి:** బూర్గంపాడు మండలంలోని ఐటీసీ పేపర్ బోర్డు పరిశ్రమలో గత 30 సంవత్సరాలుగా సేవలందించి రిటైర్మెంట్ అయిన అబ్దుల్ అజీజ్ భాయ్ జమాతే ఇస్లామీ హింద్ సారపాక శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంకిత భావంతో 30 సంవత్సరాలు కార్మికులుగా సేవలందించి కార్మిక అభివృద్ధితో పాటు పరిశ్రమ అభివృద్ధికి తోడ్పడినటువంటి అజీజ్ భాయ్ ఎందరికో ఆదర్శపాయులని కొని ఆడారు

# గణేష్ గడ్డ దేవాలయం అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే జిఎంఆర్

- త్వరలో వంటశాల, షాపింగ్ కాంప్లెక్స్, కళ్యాణ మండపం నిర్మాణ పనులు ప్రారంభం
- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్‌చెరు - నవభూమి ప్రతినిధి-** పటాన్ చెరు మండల పరిధిలోని రుద్రారం గ్రామ పరిధిలో గల గణేష్ గడ్డ శ్రీ సిద్ధి వినాయక దేవాలయాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళుతున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం గణేష్ గడ్డ దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే జిఎంఆర్ గ్రామ ప్రముఖులు, ఆలయ ధర్మకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి గుడి అభివృద్ధి పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడికి నాలుగు వైపుల నిర్మిస్తున్న రాజగోపురం నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. పెరుగుతున్న భక్తుల సంఖ్యకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించాలని నిర్ణయించారు. ప్రధానంగా నిత్య అన్నదానం కోసం ఇబ్బందులు తలెత్తకుండా ఆధునిక కిచెన్ తోపాటు.. వివాహాది శుభకార్యాల కోసం కళ్యాణమండపం, శాలహారం, గుడి ఆదాయం కోసం దుకాణాల సముదాయం నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా గుడిని అభివృద్ధి పరుస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు పాండు, మాజీ ఎంపీటీసీ రాజు, ఆలయ కార్యనిర్వహణ అధికారి లావణ్య, శ్రీనివాస్, నాగరాజు, పాల్గొన్నారు

# కోటి పది లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

- విలీన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక
- పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో విలీనమైన గ్రామపంచాయతీల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తూ.. అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ హరివిల్లు కాలనీ, ఇందిరమ్మ కాలనీలలో ఒక కోటి పది లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. విలీన గ్రామాల పరిధిలో ఏర్పడుతున్న నూతన కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రధానంగా సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, వీధిదీపాల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అందించే నిధులతోపాటు సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సైతం అర్హులకు మాత్రమే అందిస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి



ఒక్కరూ భాగస్వాములైనప్పుడే సత్ఫలితాలు వస్తాయని తెలిపారు. కిష్టారెడ్డిపేట గ్రామ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ మీదుగా సంగమేశ్వర స్వామి దేవాలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, అమీన్ పూర్ మాజీ ఎంపీపీ దేవానంద్, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ సునీత సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, డిఈ వెంకటరమణ, ఏఈ ప్రవీణ్, సీనియర్ నాయకులు గోపాల్, కృష్ణ, శ్రీకాంత్, గోవింద్, కాలనీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు

# గుగులోత్ రాజన్నకు గౌరవ డాక్టరేట్

- గవర్నర్ జిష్ణ్ దేవ్ వర్మ చేతులమీదుగా అవార్డు స్వీకరణ

**హైదరాబాద్, నవభూమి, జూలై 7-** ములుగు జిల్లా మదనపల్లి గ్రామానికి చెందిన గుగులోత్ రాజన్న కాకతీయ యూనివర్సిటీ నుండి హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్ విభాగంలో గౌరవ డాక్టరేట్ పట్టా సాదించారు. తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ చేతుల మీదుగా ఈ అవార్డును స్వీకరించారు. మారుమూల గిరిజన ప్రాంతానికి చెందిన రాజన్న అనేక కష్టాలను ఎదుర్కొని ఇంతటి గౌరవాన్ని సాధించడం ప్రేరణదాయకం. గిరిజనుల అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషి అత్యంత ప్రశంసనీయం. ఈ సందర్భంగా డాక్టర్ గుగులోత్ రాజన్నకు ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ తరపున రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వెంకట్ నాయక్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రామ్ కుమార్,



మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ధనావత్ శ్రీకాంత్ నాయక్, జర్నలిస్ట్ లావుడియా రాజు నాయక్ శుభాకాంక్షలు తెలిపారు. తన మేధా శక్తిని గిరిజన సామాజిక వర్గం అభ్యున్నతికి, చైతన్యానికి వినియోగించాలని కోరారు. తన స్వంత గ్రామ ప్రజల నుంచి శుభాకాంక్షలు వెలువెత్తాయి. గ్రామం గర్వపడే స్థాయి ఎదుగుదలను అభినందించారు.

## వాహనదారులు జర జాగ్రత్త..? - మాజీ చైర్మన్ చంద్రారెడ్డి



**నాగారం, జులై 7,(నవభూమి న్యూస్):** నాగారం నుంచి యమ్నంపేట్ వరకు రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డు పనులను జరుగుచున్నవి. కానీ మీరు వెళ్ళే సమయంలో బైక్ పై వెళ్ళే ముందు జాగ్రత్తలు పాటించాలని మాజీ చైర్మన్ చంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు. నాగారం నుండి యంనంపేట వరకు రోడ్డు విస్తరణ జరుగుతున్నందున జాగ్రత్త వహించాలని సూచించారు. సోమవారం ప్రమాదవశాత్తు ఒక వ్యక్తి చనిపోగా,ఒక వ్యక్తి గాయపడ్డాడు. ఈ రోడ్డు మార్గంలో ఇప్పటివరకు సుమారు 8 మంది ప్రాణాలను కోల్పోతారు. ఈ రోడ్డు కాంట్రాక్టర్ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జరిగిందని నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో చనిపోయిన వ్యక్తికి పేద కుటుంబం అయినా బాధితుడి కుటుంబానికి ఐదు లక్షల రూపాయలు నష్టపరిహారం గా ఇప్పించి ఆ కుటుంబానికి అండగా నిలిచినందుకు కుటుంబ సభ్యులు, నాగారం, నారపల్లి మైనార్టీ సంఘాలు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ కి రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి అందరూ సహకరిస్తామని తెలపడంతో సంబంధించిన కాంట్రాక్టర్ ఆగస్టు15 వరకు పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## అల్వాల్ అభివృద్ధికి కృషి చేస్తున్నాం : ఎమ్మెల్యే మర్రి





**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూలై 7:** 134 డివిజన్ అల్వాల్ లోని ఆదర్శనగర్ లో బాక్స్ డ్రైన్ సీసీ రోడ్డు పూర్తి అయిన పనులను స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డితో కలిసి మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పనులు ప్రారంభించారు . మౌలిక వసతులు కల్పించుట ఏదైనా సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని కాలనీ వాసులను కోరారు ఈ కార్యక్రమంలో స్థానికులు అనసూయ చిరంజీవి రెడ్డి సర్వేశ్వరావు కృష్ణారెడ్డి నాయకులు యాదగిరి గౌడ్ శరన్ గిరి డోలి రమేష్ కన్నా లింగారెడ్డి సాజిద్ రహమత్ ఖాన్ సురేష్ అమ్ములు విజయ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# మల్లంపేట రహదారిపై స్థానికుల ధర్నా

■ పాత హైదరాబాద్ రోడ్లును వెంటనే ఓపెన్ చేయాలి

**కుత్బుల్లాపూర్ - జూలై 7:(నవభూమి ప్రతినిధి)** మల్లంపేట నక్ష ప్రకారం పాత హైదరాబాదు రహదారి ని తక్షణమే ఓపన్ చేయాలని దర్నా చేశారు నిన్న ప్రణీత్ ఆంటీలియా ప్రహరీ గోడను కూల్చావేసారని ఆవేదన వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించిన విషయం తెలుసుకొని ఈ రోజు తమ నిరసన వ్యక్తం చేసిన మల్లంపేట స్థానికులు ,, ప్రణీత్ ఆంటీలియా ప్రహరీ గేట్ స్థానం లో రేకులు ఏర్పాటు చేసి రాకపోకలకు ఆటంకం కలిగించిన రహదారి ని ను తక్షణమే ఓపన్ చేయాలని ధర్నా... గతం లో గ్రామ నక్ష ప్రకారం హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేయాగా హైడ్రా చొరవతో పాత హైద రాబాద్ రోడ్డు, అంతర్గత రోడ్లు కూల్చి వేశారు.మల్లంపేట ప్రధాన రహదారిలో ట్రాఫిక్ సమస్యలు ఉండవని మల్లం పేట అవుటర్ రింగు రోడ్డు వద్ద వాహనాల రాకపోకలు సాగించేలా ప్రణీత్ ఆంటీలియా ప్రహరీ ని తొలగించారు. కుదింతో నిన్న తమ ప్రహరీ గోడ తొలగింపు అన్యాయమని తనకు న్యాయం చేయాలని ప్రణీత్ యాంటీలియా వాసులు దర్మా చేయగా తొలగించిన ప్రహరీ గోడ స్థానం లో రేకులు ఏర్పాటు చేసి మరల రాకపోకలకు ఆటంకం కలిగించారని ఇప్పటి కైనా మా మల్లంపేట రహదారి ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని దర్నా చేసిన మల్లంపేట వాసులు.









# కూకట్‌పల్లి సీఐ వెంకట సుబ్బారావుకు సన్మానం

■ శాంతి భద్రతల కోసం పోలీసుల సేవలు అపూర్వం

■ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి

**కూకట్‌పల్లి, జూలై 7, (నవభూమి ప్రతినిధి):** రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కూకట్‌పల్లి సీఐ వెంకట సుబ్బారావును మర్యాదపూర్వకంగా కలిసిన సంఘం ప్రతినిధులు శాలువా కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ%ొ% ప్రజల సహకారంతో శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీస్ విభాగం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. అదేవిధంగా, వివేకానంద నగర్ డివిజన్ ఎస్సై చంద్రశేఖర్, రామకృష్ణ ఎస్సై డీన్‌లను కూడా సంఘం తరపున శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు జె. పురేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి సేవలందిస్తున్న పోలీసు అధికారులకు సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జి. ప్రసాద్, కొండలరావు, కిషోర్, శ్రీధర్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# మహిళా ఐటిఐ కళాశాలలో అడ్మిషన్లు జరిగేలా చర్యలు తీసుకోవాలి: ప్రజావాణిలో వినతి

**మేడ్చల్ - జూలై 7:(నవభూమి ప్రతినిధి)** మల్కాజ్గిరి కలెక్టరేట్ కార్యాలయంలో ఘట్కేసర్ మున్సిపాలిటీ ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధి కొండాపూర్ లో ప్రభుత్వం హెచ్ఏఎల్ వారు ఏర్పాటు చేసిన మహిళ ఐటిఐ గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో మాజీ కార్మిక శాఖ మంత్రి హిందుస్థాన్ ఏరోనాటికల్ లిమిటెడ్ బాలనగర్ హైదరాబాద్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ సిఎస్ఆర్ నిధులతో సుమారు 2 ఎకరాల్లో అత్యాధునిక సదుపాయాలతో నిర్మించిన భవనం టెక్నికల్ ఇన్వెస్ట్మెంట్ తో అన్ని సమకూర్చిన బాలికల ఐటిఐ కళాశాల బిల్డింగ్ నిరుపయోగం ఉన్నది. గత సంవత్సరం డిసెంబర్ 10 నా సుమారు 8 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన భవన ప్రారంభానికి మేడ్చల్ జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే హిందుస్థాన్ ఎరోనాటికల్ లిమిటెడ్ వారిచే అట్టహాసంగా వారి చేతుల మీదుగా ప్రారంభించబడినది. గత సంవత్సరం నుండి అడ్మిషన్లు జరగడం లేదు. కానీ అధికారుల నిర్లక్ష్యం వల్ల అడ్మిషన్లు నిర్వహించడం లేదు. నిరూపయోగంగా ఉన్న మహిళ ఐటిఐ కళాశాలలో అడ్మిషన్లు జరిగేటట్లు అధికారులు చొరవ తీసుకోవాలని మహిళా స్టూడెంట్ లను జాయిన్ చేసుకోవాలని మహిళా విద్యార్థులకు అడ్మిషన్ ఇవ్వాలని మహిళలు అభివృద్ధి చెందడానికి దోహదపడాలని ఘట్కేసర్ మున్సిపాలిటీ ఐక్య కార్యచరణ కమిటీ ఈరోజు ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ కి కలిసి విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపాలిటీ ఐక్య కార్యచరణ కమిటీ సభ్యులు బచ్చు నగేష్ గుప్తా . ఆలు కమలాకర్ . బచ్చు ప్రమోద్ గుప్తా . ఎండి సిరాజ్ సలహాదారులు. రేసు లక్ష్మారెడ్డి నాయకులు మందాడి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# దొంగతనానికి పాల్పడిన ముగ్గురు నిందితుడి అరెస్టు -రిమాండ్

**నిందితుల నుంచి రు.2.15 లక్షల నగద్,- 3 మొబైల్స్ సీజ్**

**విలేఖరుల సమావేశంలో ఏసిపి పింగళి నరేశ్ రెడ్డి చోరీకి సంబంధించిన వివరాల వెల్లడి**




**కుత్బుల్లాపూర్ - జూలై 7:(నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల పియస్ పరిదిలోని అపూరూపకాలనీ లో ఓ పాల వ్యాపారి ఇంట్లో జరిగిన దొంగతనం కేసును చేదించిన పోలీసులు. 3.5లక్షల నగదుతో పాటు ఓ మొబైల్ ను ఇంట్లో పెట్టి రాత్రి ఆలస్యం అవుతుందని డోర్ లాక్ చేయొద్దని కూతురుకు ఫోన్ లో సమాచారం ఇచ్చిన సంగమేశ్వాధితుడు. సంగమేశ్ వద్ద పనిచేస్తున్న అసిఫ్,తన ఇద్దరు స్నేహితులతో కలిసి ఇంట్లో దొంగతనానికి పాల్పడ్డ నిందితులు.. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి 2.15లక్షల నగదు,3మొబైల్స్ సీజ్ చేసి నిందితులను రిమాండ్ కు తరలించినట్టు ఎసిపి పింగళి నరేశ్ రెడ్డి తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించిన రాష్ట్ర నాయకులు మునిరాతి అరుణ్ కుమార్



**కుత్బుల్లాపూర్ - జూలై 7:(, నవభూమి ప్రతినిధి)** ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం మున్సిపల్ సర్కిల్లో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించిన ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కో ఇన్చార్జ్ మునిరాతి అరుణ్ కుమార్ మాదిగ విచ్చేసి జెండా ఆవిష్కరణ చేశారు. అలాగే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 60 వ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి సిలువేరు శ్రీనివాస్ మాదిగ మేడ్చల్ జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు రాస మల్ల యాదగిరి మాదిగ కూకట్పల్లి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ముత్యపాక శ్రీనివాస్ మాదిగ ఇస్రాం రమేష్ మాదిగ సంఘీ మహేష్ జిల్లా మహిళా నాయకురాలు నడిమి దొడ్డి సలోమి మాదిగ మహేశ్వరి రామదుగు సిద్దయ్య ఇందూరం తిరుపతి బూరు రవి గడ్డం కురుమయ్య భూమయ్య కనుమూరి కురుమయ్య లక్ష్మి సరూప వనజ తదితరులు పాల్గొన్నారు

## అయ్యా! మా గోస పట్టించుకొనే నాథుడే లేరా

**బూర్గంపాడు జూలై 7 నవభూమి:** విష జ్వరాలతో బాధపడుతున్న అంజనాపురం కాలనీ వాసులు. బూర్గంపాడు మండల పరిధిలో అంజనాపురం గ్రామపంచాయతీ పీరియాసన్ అఫ్ బాధ్య బజారు లో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వానలకు వచ్చిన వర్షపు నీరు ఎటు పోయే మార్గం లేక అక్కడే నిల్వ ఉండడం వలన విష జనాలు డెంగు వంటి భయంకర వ్యాధులతో ఈ బజారు వాసులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.

# జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

■ **సీఐటీయూ, ఏఐటీయూసీ, ఏఐసిటియు వామపక్ష కార్మిక సంఘాల పిలుపు**



**కుత్బుల్లాపూర్ - జూలై 7:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ ప్రభుత్వం 8 గంటల పని దినాన్ని 10 గంటలకు పెంచుతూ తీసుకువచ్చిన జీవో నెంబర్ 282 ను వెంటనే రద్దు చేయాలి. జులై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వామపక్షకార్మికసంఘాలుఏఐటీయూసీ, సీఐటీయూ, ఎఐసిటియు ఆధ్వర్యంలో నిజాంపేట కార్పొరేషన్ ప్రగతి నగర్ సుందరయ్య భవన్ నందు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా నాయకులు ఎం. చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నాయకులు పాలబిందెల.శ్రీనివాస్ ,సిఐటియు జిల్లా నాయకులు జీ. వెంకటరాజ్యం




ఏఐసిటియు మండల నాయకులు పీ.దస్తగిరి మాట్లాడుతూ కార్మిక వర్గం సమస్యల పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను బిజెపి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినదన్నారు. కేంద్ర ప్రభుత్వం, ప్రభుత్వ సంస్థల ప్రవేటికరణను వెంటనే ఆపాలని వారు కోరారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాల కోసం కార్మికులకు అన్యాయం చేస్తున్నారు అని అన్నారు. కార్పొరేట్ సంస్థల లాభాల కోసం 8 గంటల పని దినాన్ని 10 గంటలకు పెంచుతూ తెలంగాణ ప్రభుత్వ%శీ% తీసుకు వచ్చిన జీవో నెంబర్ 282, కార్మికుల శ్రమ దోపిడీకి గురి చేస్తున్నదన్నారు.జిఓ నెం. 282 ను వెంటనే రద్దు చేయాలనీ వారు డిమాండ్ చేశారు. అనంతరం జిఓ నెం. 282 కాపీలను దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మున్సిపల్ నాయకులు పీ. పెంటయ్య, బాలవేంకటేశ్వర్ రావు, నాగభూషణం, రాదా కృష్ణ, రవి కుమార్, ఏఐటీయూసీ నాయకులు బోయ.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలి

■ **ఆకుల సతీష్ టీమ్ డిమాండ్**



**కుత్బుల్లాపూర్ - జూలై 7:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో పార్కులు, ప్రభుత్వ స్థలాలు, చెరువులు, రోడ్లు ఆక్రమించుకొని అక్రమా అనుమతుల పూర్తి ఆధారాలతో నిర్మాణాలపై చర్యలు తీసుకొని, ప్రజాస్తులను కాపాడాలని ప్రస్తుతం నిజాంపేట్ మున్సిపల్ కమిషనకు పలుమార్లు ఫిర్యాదు చేసిన చర్యలుతీసుకోకుండా, షోకాస్ నోటీసులు జారీచేసి చర్యలు తీసుకోకుండా అక్రమార్కులకు సహకరించడం ప్రస్తుత కమిషనర్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్లకు లోకల్ బాడీ రాధిక గుప్తాకు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది.
ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ నిజాంపేట్ కార్పొరేషన్లో ప్రజలకు చెందిన ప్రభుత్వ భూములు, చెరువులు, పార్కులు రోడ్లు నందు ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు పై చర్యలు తీసుకోవాలని%ఛ% ప్రస్తుత కమిషనర్ కు ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యం అని ముఖ్యంగా బాచుపల్లి బంధం కుంట నందు విజన్ కన్స్ట్రక్షన్ చెరువులో తప్పుడు అనుమతులు తీసుకోవడం కాకుండా, నిర్మాణంపై ఫిర్యాదు మేరకు నోటీసులు ఇచ్చి ఆరు నెలలు గడిచిన చర్యలు శూన్యం అని ,నిజాంపేట్ శ్రీనివాస్ నగర్ కాలనీ మాస్టర్ ప్లాన్ రోడ్లో



సర్వే నెంబరు 191 ప్రభుత్వ భూమి నందు అనుమతులు రద్దుచేయాలని ఫిర్యాదు పై ప్రగతి నగర్ సాయి లక్ష్మీ లేఅౌట్ సర్వే నెంబర్ 183 నందు పార్కు స్థలంలో1800 స్క్ ర్ యాసిడ్స్ లోకల్ నిర్మాణ అనుమతులు ఇవ్వడానికి ప్రయత్నం చేయడం రేణుక ఎల్లమ్మ కాలనీలో, సర్వే నెంబర్ 486 రోడ్ ఆక్రమించుకున్న నిర్మాణానికి నోటీసులు ఇచ్చి4 నెలలుగా చర్యలు తీసుకోకపోవడం అని %ఛ%అదేవిధంగా రోడ్డు ఆక్రమించుకొని గేటు నిర్మాణం ప్రగతి నగర్ సర్వే నెంబర్ 141 లో అనుమతి తీసుకొని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్లు 142 నందు నిర్మాణం పై అనుమతులు రద్దు చేయాలని(1000 %ఎ ఎం%) బాచుపల్లి ఎమ్మార్వో జూన్ ఉత్తరం రాసిన అనుమతులు రద్దు చేయకపోవడంపై బాచుపల్లి బ్లాక్ డైమండ్ కాలనీలో రెండు పార్కుల కబ్జాలపై సాయి నగర్ ఫ్రీడమ్ పార్క్ ఆక్రమణ అక్రమ నిర్మాణాలపై ప్రస్తుత కమిషనర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం కాకుండా, అక్రమ నిర్మాణదారులకు సహకరించడం పై తక్షణమే ప్రస్తుత మున్సిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని ప్రజా ఆస్తుల్లో అక్రమ నిర్మాణదారులపై చర్యలు తీసుకుని, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, ఈశ్వర్ రెడ్డి, తిలోక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా హక్కు చట్టం కింద 25శాతం పేద పిల్లలకు విద్యను అందించాలి

■ **ఎమ్మెల్యే వివేకానంద్‌కు వినతిపత్రం**

**కుత్బుల్లాపూర్- జూలై 7:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వం తలపెట్టిన ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, ఎచ్ ఎమ్ టీ, ఐ డి పి ఎల్ కాలనీ స్థలాలలో ఏర్పాటుకు .రికగ్నైజడ్ ప్రైవేట్ పాఠశాలలలో విద్యాహక్కుచట్టం 2009 సెక్షన్ 12.1 అనుసరించి పేదపిల్లలకు 25%ఉచిత విద్యను అందించే ఏర్పాటు కోసం ఎమ్మెల్యే వివేకానంద కు గత మూడు సార్లు ఈ ప్రాంత ప్రజలు అభిమానం తో గెలిపించారు. సమస్యను పరిష్కరించాలని కోరారు. ఆసియాలోనే అతి పెద్ద పారిశ్రామిక వాడ మన నియోజకవర్గం అత్యధిక జనాభాతోపాటు రాష్ట్రంలోనే అధిక ఓటర్లు ఉన్న నియోజకవర్గం. దేశంనలుమూలలనుండి ఉపాధికోసం వచ్చిన పేదప్రజలు, చిన్న, చిన్న ఉద్యోగాలు, రోజుకూలీ పనులు చేసుకుంటుజీవనం కొనసాగిస్తున్నారు. అలాంటి వారి పిల్లలను చదివించాలంటే ప్రభుత్వ పాఠశాలల అవసరం జనాభ ప్రకారంగా ఉండాల్సింది, లేకపోవడం దురదృష్టకరం. తక్కువ ఆదాయంవల్ల, పిల్లలను చదివించాలనే కోరిక తల్లిదండ్రులలో బలంగా ఉన్నప్పటికి, అప్పులు చేసి, విధిలేని పరిస్థితిలో చదివిస్తున్నారు ప్రైవేట్ స్కూల్లో. సరిపోను ప్రభుత్వ పాఠశాలలు ఉంటే పేద తల్లిదండ్రులు అప్పులపాలయ్యే పరిస్థితి ఉండదన్న విషయంతమరికి తెలియనిదికాదు. ప్రభుత్వం అందరికి ఉచితంగా నాణ్యమైన విద్యను అందించాలనే దృఢనిశ్చయంతో ఉన్నందున మన నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటుచేయించగలరని కోరుచున్నాము. మనప్రాంతంలో రికగ్నైజడ్ ప్రైవేట్ పాఠశాలలు వందల సంఖ్యలో ఉన్నాయి ఈ స్కూలలో విద్యాహక్కు చట్టం2009సెక్షన్ 12.1 చట్టం ప్రకారంగా పేదపిల్లలకు 25% ఉచితంగా విద్యను అందించాల్సిన గురుతర బాధ్యత స్కూల్స్ యాజమాన్యాలపై ఉంది చట్టప్రకారంగా 25% అందించడానికి ఈ విషయమై మా ప్రజాప్రతినిధిగా చొరవ చూపాలని, 25% ఉచిత విద్య అందేలాచూడాలని అలాగే ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేయించాలని లోక్సత్తా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నందిపేట రవీందర్ కోరారు

# సమాచార హక్కు చట్టం బోర్డులను ఏర్పాటు చేయాలి

## సమాచార హక్కు చట్టం ప్రతినిధులు



**మేడ్చల్- జూలై 7:(నవభూమి ప్రతినిధి)** ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం బోర్డులను ఏర్పాటు చేయాలని సమాచార హక్కు చట్టం ప్రతినిధులు డిమాండ్ చేశారు. మేడ్చల్ కు కొత్తగా వచ్చిన తహసిల్దార్ వి. భూపాల్ ను, మేడ్చల్ మున్సిపల్ కమిషనర్, ఎల్లంపేట కమిషనర్ ను సమాచార హక్కు ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. సామాన్య ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చిన తక్షణమే పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో గుడ్ గవర్నెన్స్ తెలంగాణ అధ్యక్షులు తలారి చందర్, తాళ్లపల్లి రమేష్ గుప్తా, అజీమ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి









**కుత్బుల్లాపూర్ - జూలై 7:(నవభూమి ప్రతినిధి)-** జంట సర్కిల్ లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగింది.కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని జీడిమెట్ల డివిజన్ లోని పైపులైను రోడ్డు అనుమతి లేని నిర్మాణం,షెడ్డుపై చర్యలు తీసుకోవాలనీ కమీషనర్ కు ఫిర్యాదు చేశారు. అక్రమంగా రామ్ హైస్కూల్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. సాయిబాబా నగర్ మసీద్ వద్ద అనుమతులు లేకుండా బహుళ్లస్థుల భవనాలతో పాటు, రోడ్డు ఆక్రమించి నిర్మాణాలు చేస్తున్నారనీ టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేశారు.గాజులరామరం డివిజన్ పరిధిలోని వల్ల బాయి పటేల్ నగర్ రమ్య అపార్ట్మెంట్ పై చర్య తీసుకోవాలని గడ్డమీద అశోక్, కూమార్ గౌడ్ ప్రజావాణి లో ఫిర్యాదు చేశారు. రోడ్డులు, అక్రమ నిర్మాణాలులపై చర్యలు తీసుకోవాలి కుత్బుల్లాపూర్, గాజుల రామరం డిప్యూటి కమీషనర్లు నర్సింహ మాల్లా. రెడ్డికి ఫిర్యాదు చేశారు. ప్రజావాణి లో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు

# జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కేవీపీఎస్ సంపూర్ణ మద్దతు

- బిజెపి ప్రభుత్వ అప్రజా స్వామ్య, సామాజిక న్యాయ, వ్యతిరేక విధానాలపై ఐక్యంగా పోరాటాలు కొనసాగిస్తాం.
- కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి నాగనిగళ్ళల బాలపీర్




**కుత్బుల్లాపూర్ - జూలై 7:(నవభూమి ప్రతినిధి)** జూలై 9వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కేవీపీఎస్ మేడ్చల్ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతుని ప్రకటిస్తున్నట్లు కెవిపిఎస్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి నాగనిగళ్ళల బాలపీరు ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు కార్మికుల కనీస వేతనాలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించాలని మనువాద కార్పొరేట్ విధానాలను ప్రతిఘటిస్తూ జూలై 9 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కేవీపీఎస్ సంపూర్ణ మద్దతునిస్తుందని తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలని కార్పొరేట్ సంస్థల ను కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్పే విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గానికి వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్ లను బలవంతంగా అమలు చేస్తుందని వీటిని వ్యతిరేకిస్తూ కార్మిక వర్గం నికరంగా పోరాడుతుందని కనీస వేతనాల కోసం ఏర్పరచుకున్న కార్మిక సంఘాల హక్కుల కోసం ఉన్న చట్టాల రక్షణ కోసం కార్మిక వర్గ పోరాటాలకు కెవిపిఎస్ అండగా నిలబడుతుందని ఈ సందర్భంగా తెలిపారు. బిజెపి ప్రభుత్వ కార్పొరేట్ హిందుత్వ నియంతృత్వ ఎజెండా అమలును కార్మిక, కర్షక, సామాజిక శక్తులతో అడ్డుకుంటామని తెలిపారు సనాతన ధర్మం ముసుగులో మనువాద భావజాలాన్ని ఆర్ఎస్ఎస్ బిజెపి హిందుత్వ శక్తులు పథకం ప్రకారం ముందుకు తీసుకొస్తుందని అన్నారు. ఈ విధానాన్ని సామాజిక శఃక్తులు అడ్డుకోవాలని కోరారు. బిజెపి తన రాజ్యాంగ వ్యతిరేక స్వభావాన్ని పార్లమెంట్ సాక్షిగా హెూం మంత్రి అమిత్ షా అంబేద్కర్ ను అవమానిస్తూ చేసిన వాక్యాలు దేశం మరువదని అన్నారు. ఇలాంటి ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయ వ్యతిరేక విధానాలపై ఐక్యంగా ఉద్యమిస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో సంక్షేమ రంగానికి ఆహార సబ్సిడీకి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి పూర్తిస్థాయిలో నీదులకోత విధించి అట్టడుగు వర్గాలకు ద్రోహం చేసిందని విమర్శించారు. బిజెపి విధానాలపై దేశవ్యాప్త పోరాటానికి కెవిపిఎస్ సామాజిక శక్తులను కలుపుకొని పోరాడుతుందని తెలిపారు. సామాజిక అభినందనలతో నాగనిగళ్ళల బాలపీరు మేడ్చల్ జిల్లా కార్యదర్శి

# పాలమాకుల గ్రామంలో అభివృద్ధి పనులు శంకుస్థాపన

- సిసి రోడ్ అంగన్వాడి భవనం గ్రామపంచాయతీ నిధులు మంజూరు
- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా శంకుస్థాపన



**రాజేంద్రనగర్ నవభూమి ప్రతినిధి-** శంషాబాద్ మండలంలోని పాలమకూరు గ్రామంలో రెండు కోట్ల యాభై లక్షల నిధులతో అభివృద్ధి పనులను శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నూతన గ్రామపంచాయతీ అంగన్వాడి బిల్డింగ్ సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ పాలమాకుల గ్రామంలో అభివృద్ధి దిశగా రెండు కోట్ల 50 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు గ్రామపంచాయతీ తో పాటు అంగన్వాడి బిల్డింగ్ సిసి రోడ్లు ఏర్పాటుకు నిధులు మంజూరు అయ్యాయి అని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయాలని లక్ష్యం పెట్టుకొని ముందుకు సాగుతున్నాడని అన్నారు రాబోయే రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజల యొక్క సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసి ప్రజలను అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ఏర్పడుతూ చేస్తున్నారు అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజు కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కోటేష్ గౌడ్ చంద్ర రెడ్డి గుడాల కృష్ణ గౌడ్ మాజీ సర్పంచ్ రవి నాయక్ సొసైటీ చైర్మన్ శ్రావణ్ కుమార్ గౌడ్ ఫక్రుద్దీన్ ప్రభాకర్ యాదవ్ శ్రీనివాస్ రెడ్డి ఆంజనేయులు గుర్రంపల్లి శ్రీనివాస్ యాదవ్ నాయకులు పాల్గొన్నారు

# 10 గంటల జీవో కాపీలను దగ్ధం చేసిన సిఐటియు నాయకులు



**మేడ్చల్- జూలై 7:(నవభూమి ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 10 గంటల పని విధాన జీవోకు నిరసనగా శ్రీరామ స్పిన్నింగ్ మిల్స్, మెడిసిటీ సీఐటీయూ ఆధ్వర్యంలో జీవో కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మేడ్చల్ మండల నాయకుడు నరేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 10గంటల పని విధానాన్ని తీసుకు వస్తూ జీవోను విడుదల చేశారని, ఇది శ్రమ దోపిడీ అని విమర్శించారు. ఈ జీవోను సిఐటియు వ్యతిరేకిస్తుందని, ఈ జీవో కార్మికుల శ్రమను దోచుకునే విధంగా ఉందని ఎక్కువ గంటలు పని చేయించుకొని



తక్కువ వేతనం ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు, కంపెనీ యజమానులకు వత్తాసు పలికే విధంగా ఉందని ఆరోపించారు. ఈ జీవోను వెంటనే ఉపసంహరించు కోవాలని, లేని పక్షంలో ఆందోళనలను చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో యూనియన్ నాయకులు నర్సింగ్ రావ్, దేవేందర్, యాదగిరి, దేవమ్మ, తస్లిమ్ బేగం, లక్ష్మణ్, బాణ్య, కృష్ణ, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# బతుకుదెరువు కోసం వచ్చి మృత్యువాత

- రెండో అంతస్థు నుంచి పడిన కూలి మృతి
- బిల్డర్ నిర్లక్ష్యానికి బలైన మరో వలస జీవి
- కేసు నమోదు చేసిన బాలానగర్ పోలీసులు



**కూకట్‌పల్లి, జూలై 8 (నవభూమి ప్రతినిధి):** కార్మికుడి జీవితానికి కొంచమైనా విలువ ఉందా ? అనే ప్రశ్నను తలఎత్తేలా చేసింది ఓ వలస జీవి మరణం. కుటుంబ పోషణ కోసం వలస వచ్చిన ఓ కూలీ,బిల్డర్ నిర్లక్ష్యానికి బలై రెండో అంతస్తు నుంచి కింద పడిపడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన సోమవారం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.

**వలస బతుకు బండికి బ్రేక్:**
బీదర్ (కర్ణాటక)కు చెందిన రాజకుమార్ (43) జీవనోపాధి కోసం హైదరాబాద్‌కు వలస వచ్చాడు. చెన్నారెడ్డి నగర్ వద్ద అద్దె ఇంటిలో నివసిస్తూ, రంగారెడ్డి నగర్‌లో ఓ నిర్మాణంలో సెంట్రింగ్ పనులు చేస్తున్నాడు. ఎప్పటిలాగే సోమవారం మధ్యాహ్నం రెండో అంతస్తులో పనిచేస్తుండగా, ఒక్కసారిగా అదుపు తప్పి భవనం నుంచి కింద పడ్డాడు. తల బలంగా నేలపై పడటంతో తీవ్ర గాయాలయ్యి అక్కడికక్కడే మరణించాడు. బిల్డర్ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది..
సాధారణంగా ఇటువంటి ఎత్తైన భవన నిర్మాణాల్లో భద్రతా పరికరాలు, సేఫ్టీ బెల్టులు, హెల్మెట్లు వంటివి తప్పనిసరిగా ఉండాలి. కానీ ఇక్కడ కనీస భద్రతా ప్రమాణాలూ పాటించలేదు. కార్మికుల ప్రాణాలను పరిగణనలోకి తీసుకోని విధంగా నిర్మాణ పనులు సాగుతున్నట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు.

**పోలీసులు కేసు నమోదు:**
సమాచారం అందుకున్న బాలానగర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. బాలానగర్ సీఐ నరసింహరాజు మాట్లాడుతూ...ఈ ఘటన కాంట్రాక్టర్ నిర్లక్ష్యమే కారణమని పేర్కొన్నారు. కాంట్రాక్టర్, ఇంటి యజమానిపై (బి ఎన్ ఎస్) సెక్షన్ 106(1) ప్రకారం కేసు నమోదు చేస్తున్నామని తెలిపారు.

**బతుకుదెరువు కోసం వచ్చి మృత్యువాత:**
ఒకటి కాదు... ప్రతి ఏడాది నగరంలో డజనల కొద్ది కూలీలు బతుకుదెరువు కోసం వచ్చి ఇలాగే బిల్డర్ల నిర్లక్ష్యానికి బలవుతున్నారు. శ్రమదానంతో కుటుంబాన్ని పోషించాలన్న ఆశతో ఎక్కడి నుండో వచ్చిన వారి బతుకులు, నిర్మాణ భవనాల్లోనే ఖతం అవుతున్నాయి. దీనికి ఎవరు బాధ్యత తీసుకుంటారు, ఎవరు న్యాయం చేస్తారు ? వలస కార్మికుల జీవితం ప్రశ్నార్థకం కావాల్సి రావడం బాధాకరం.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె గోడ పత్రిక ఆవిష్కరణ




**ఉప్పల్, నవభూమి, జూలై 7 –** జూలై 9న అఖిలభారత కార్మిక సంఘాల సమితి పిలుపుమేరకు నిర్వహించే దేశవ్యాప్త సమ్మెకు మద్దతు తెలుపుతూ నాచారంలో వాల్ పోస్టర్ ఆవిష్కరించిన భవన కార్మిక జెఏసి ప్రతినిధులు. జేఏసీ కన్వీనర్ బొడ్డు శివ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్, జేఏసీ సంస్థల ఫౌండర్ నల్లా రాధాకృష్ణ హాజరై మాట్లాడుతూ కార్మికుల హక్కులు కాలరాస్తూ నాలుగు కోడ్లను అమల్లోకి తీసుకు వస్తున్న కేంద్ర ప్రభుత్వం. ఈ కోడ్లు అమలులోకి వస్తే ఉద్యోగ భద్రత, పింఛన్లు కరువవుతుంది. ఎనిమిది గంటల పని దినాలు కాస్త 12 గంటలు అవుతుంది. దీనివల్ల మహిళా కార్మికుల హక్కులు తీవ్రంగా దెబ్బతింటాయి, మోదీ ప్రభుత్వం కార్మికులను కార్పోరేట్ శక్తులకు బదిలీ చేస్తుందని అన్నారు. ఎక్కువ పని గంటల వల్ల కుటుంబ వ్యవస్థ దెబ్బ తింటుంది మహిళలపై లైంగిక దాడులు ఎక్కువ అవుతాయి కావున మహిళా కార్మికులు పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో కోటేశ్వర రావు, విజయ్ కుమార్, కరాటే శ్రీరామ్, టి.రాజబాబు, గద్ద యుగేందర్, కొరపాక అంజి, వీరన్న, సైదులు, వెంకన్న, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# జనతా నగర్‌లో వ్యక్తి అదృశ్యం

### మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు



**కూకట్ పల్లి, జూలై 7, (నవభూమి ప్రతినిధి):** కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జనతానగర్ ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. ఎస్ఎం మోడల్ స్కూల్ సమీపంలో నివాసముంటున్న లేబర్ కార్మికుడు లింగరాజ్ బరిక్ (56) అనే వ్యక్తి జూలై 6వ తేదీ ఉదయం 10 గంటల ప్రాంతంలో ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. మిస్సింగ్ అయిన లింగరాజ్ బరిక్ తండ్రి పేరు భీమా కాగా, కర్ణాటక రాష్ట్రానికి చెందినవారు. జీవనోపాధి కోసం కుటుంబంతో కలిసి మూసాపేటకు వలస వచ్చి జనతానగర్‌లో నివాసముంటున్నారు. అయితే శనివారం ఉదయం ఇంటి నుంచి వెళ్లిన ఆయన అనంతరం ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు కూకట్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. లింగరాజ్ బరిక్ గురించి ఎవరైనా సమాచారం తెలిస్తే కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ నెంబర్లకు సంప్రదించాల్సిందిగా వారు కోరుతున్నారు. 87126 63149, 87125 68115 ఈ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# ఆర్టీసీ కండక్టర్లకు దివ్యాంగుల అంటే చిన్నచూపు: శ్యామల కొండారెడ్డి

**బూర్గంపాడు జూలై 7 నవభూమి:** బూర్గంపాడు మండల పరిధిలో మొరంపల్లి గ్రామానికి చెందిన శ్యామల కొండారెడ్డి ఆర్టీసీ కండక్టర్ లపై మండిపడ్డారు. ఆర్టీసీ బస్సులో దివ్యాంగులకు కేటాయించిన సీట్లలో సాధారణ వ్యక్తులు కూర్చున్నప్పుడు దివ్యాంగులు వచ్చి ఆ సీటు తమకోసం కేటాయించారని వారిని అడిగినప్పుడు దివ్యాంగులపై గొడవకు దిగుతున్నప్పుడు సాధారణ వ్యక్తులకు ఆర్టీసీ కండక్టర్లు వారికి సహకరిస్తూ వారి వైపున మాట్లాడుతూ ముందు వారు వచ్చారు, కావున వారే కూర్చోవాలని కొందరు కండక్టర్లు వారికి సహకరిస్తున్నారు. మరికొందరు కండక్టర్లు మాకేం పట్టిందిలే అని నిమ్మకు నీరెత్తినట్లు కూర్చుని మౌనంగా ఉంటున్నారు. మరికొందరు మీరు మీరు చూసుకోండి మాకేం సంబంధం లేదు అంటున్నారు. చాలా దూరం ప్రయాణించాల్సిన అవసరం వచ్చినప్పుడు మాలాంటి దివ్యాంగులు ప్రయాణమంతా నిలబడి ఉండాలంటే చాలా ఇబ్బందికరంగా ఉంటుంది అని పలుమార్లు కండక్టర్లకు చెప్పినప్పటికీ వారి పట్టించుకోవడం లేదు.

# జులై 9న జరిగే అఖిల భారత కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాం: యుఎస్ఎఫ్ఐ

- కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి



**కుత్బుల్లాపూర్ – జూలై 7:(నవభూమి ప్రతినిధి)** ఈనెల 9న జరిగే అఖిల భారత కార్మిక సంఘాల సమ్మెకు యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా కమిటీ తరపున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాం. ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు చంద్రకాంత్ పత్రిక పట్టణ విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ చేపట్టిన కార్మిక సంఘాల సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని అన్నారు.ప్రతి ఒక్కరూ సమ్మెలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాం కేంద్రం తెచ్చిన నాల్గు లేబర్ కోడ్స్ను వెంటనే రద్దు చేయాలి.డాక్టర్ యం.ఎస్. స్వామినాథన్ సిఫార్సుల ప్రకారం సి2 + 50% ప్రకారం రైతుల పంటలకు మద్దతు ధరల చెల్లింపు చట్టం చేసి అమలు జరుపాలి.రైతులు జౌలు రైతుల రుణాలను ఏకకాలంలో మాఫీ చేయాలి. ఉపాధి హామీ కూలీలకు రోజు కూలి 600/- లకు పెంచాలి. 200 రోజుల పని దినాలు కల్పించాలి. పత్తి పంట కొనుగోళ్లలో అమలు జరుపాలని చూస్తున్న ప్రైజ్ డెఫిసిట్ పేమెంట్ స్కీం (పి.డి.పి.ఎస్. ను రద్దు చేసి. సి.సి.ఐ. ద్వారానే కొనుగోళ్లు జరిపించాలి. కౌలు రైతుల రక్షణకు సమగ్ర చట్టం చేసి అమలు జరుపాలి. రైతుల పంటల కొనుగోలుదారులే పూర్తి మార్కెట్ చార్జీలు చెల్లించే విధంగా మార్కెట్ చట్టాలను సవరించి అమలు చేయాలి. వ్యవసాయ మార్కెట్లలో ఈనామ్ సేవలను పూర్తిస్థాయిలోనైనా అమలు జరుపాలి రద్దైనా చేయాలి. విదేశీ యూనివర్సిటీల బిల్లును రద్దు చేయాలి. కేంద్రీయ విద్యా సంస్థలలో ఖాళీగా ఉన్న ఉద్యోగుల పోస్టులను భర్తీ చేయాలి.నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి, జాతీయ గిరిజన చట్టాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలి.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మినీ ఇండియా : కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్ – జూలై 7:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద సోమవారం పలు సమస్యలతో వచ్చిన నియోజకవర్గం ప్రజలను కలిసి వారిసమస్యలుఅడిగితెలుసుకున్నారుఅనంతరంపలుఆహ్వానాలు,వినతిపత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తూకుత్బుల్లాపూర్ నియోజకవర్గ అనేది భారతదేశంలో ఉన్న అన్ని జాతుల ప్రజల భండాగారం అని దీనిని మినీ ఇండియాఅంటుంటే ఎంతో సంతోషం కలుగుతుందన్నారు..
నిరుద్యోగులకు, నిరుపేదలకు ఉపాధికల్పనస్థావరంగాకుత్బుల్లాపూర్ మారిందన్నారు.సిఎం రేవంత్ రెడ్డి నాయత్వంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు..ఈ కార్యక్రమంలో నియోజవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

# భయంతో వాహనదారులు

### విద్యార్థులకు తప్పని ఇబ్బందులు




**కుత్బుల్లాపూర్ - జూలై 7:(నవభూమి ప్రతినిధి)** గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డు బాస్ రేగడిలో, బాసు రేగడి నుండి గండి మైసమ్మ కు వెళ్లే ప్రధాన రహదారిలో మెగా ఇంజనీర్ కంపెనీకి వెళ్లి 11 కెవి స్తంభం రోడ్డుపైకి వంగి ఉండడంతో, ఏ క్షణాన కింద పడుతుందో నన్న భయంతో అటుగా వెళ్తున్న వాహనదారులు, ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని వెళ్తున్నారని గుండ్ల పోచంపల్లి మున్సిపల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుండ భానుచందర్ అన్నారు, మున్సిపల్ అధికారులు కమిషనర్ చొరవ తీసుకొని, ఎలక్ట్రిషన్ డిపార్ట్మెంట్ ఏఇ దృష్టికి తీసుకెళ్లి ఈ ఒక సమస్యను పరిష్కరించాలనీ కోరారు .ఉన్న భానుచందర్ తెలిపారు. ఈ రోడ్డు వైపు ఎంఎల్ఆర్ ,హితమ్ కాలేజ్ విద్యార్థులు అనునిత్యం అటు ఇటు తిరుగుతూ ఉంటారు, విద్యుత్ అధికారులు చర్యలుతీసుకొని సమస్యను పరిష్కరించాలన్నారు. పలువురు గ్రామస్తులు కోరుతున్నారు

## కొంపల్లి అభివృద్ధికి రూ.12 కోట్ల ప్రతిపాదన: సిఎండికి వినతి పత్రం



**కుత్బుల్లాపూర్ - జూలై 7:(నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గం లోని కొంపల్లి మున్సిపాలిటీ లో పలు కాలనీలో అభివృద్ధి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న కాలనీలకు కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన కూన శ్రీశైలం గౌడ్ కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్ ను తీసుకొని అభివృద్ధి పనులకు 12 కోట్ల రూపాయల ప్రతిపాదనలు సి ఎం డి శ్రీదేవి ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దీనికి సానుకూలంగా సిఎండి స్పందిస్తూ త్వరలోనే ఈ నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా కొంపల్లి, దుండిగల్ మున్సిపాలిటీలలో, నిజాంపేట్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా పనిచేస్తున్నారని వీరిని కట్టడి చేయాలని సిఎండిని కోరడం జరిగింది. ఈ విషయంపై కఠిన చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు, కాలనీలో వాసులు పాల్గొన్నారు.

## రాందేవ్రావు హాస్పిటల్‌కు చెందిన

# 28 మంది వైద్యులకు మెడికల్ ఎక్సలెన్స్ అవార్డులు

- డా. కమలాకర్‌కు లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డు ప్రదానం
- డా. ఎన్. యోబుకు ఎక్సలెన్స్ ఇన్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్, పయనీర్ ఇన్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ అవార్డు
- డా. కె. ఛాయాదేవికి లివింగ్ లెజెండ్ అవార్డు ప్రదానం







**కూకట్‌పల్లి, జూలై 6, (నవభూమి ప్రతినిధి):** ప్రపంచ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని యాక్ట్ నౌ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాందేవ్రావు హాస్పిటల్‌కు చెందిన 28 మంది ప్రముఖ వైద్యులను 'బీసీ రాయ్ మెడికల్ ఎక్సలెన్స్' 'ఏపీజే అబ్దుల్ కలాం మెడికల్ ఎక్సలెన్స్' అవార్డులతో సత్కరించారు. హైటెక్స్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల్లో సేవలందిస్తున్న డాక్టర్లకు అవార్డులు ప్రదానం చేశారు. హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డా. కమలాకర్‌ను దేశ రక్షణలో వైద్య రంగంలో 57 ఏళ్ల విశేష సేవలకుగాను లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డుతో సత్కరించారు. అలాగే, 55 సంవత్సరాల అనుభవం కలిగిన ప్రసూతి నిపుణురాలు డా. కె. ఛాయాదేవికి లివింగ్ లెజెండ్ అవార్డు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సత్కరించబడిన ఇతర వైద్యులలో డా. ఐ. ధనలక్ష్మి (సాధారణ వైద్యులు), డా. పి. శ్రీనివాసులు (సర్జన్), డా. జె. సుధారాణి (యానస్థీషియాలజిస్ట్), డా. పి. భవాని దివ్య (పెడియాట్రిషన్), డా. ఎల్. ప్రమోదిని, డా. ఎం. మంజుల, డా. సుప్రియా (గైనకాలజిస్టులు), డా. బి. పవని (పాథాలజిస్టు), డా. రాజీవ్ వర్మ (ఆర్థోపెడిక్స్), డా. లోకేష్ రెడ్డి, డా. కార్తిక్, డా. మౌనికా (రేడియాలజీ), డా. స్వాతి రెడ్డి, డా. సుమ (ఎమర్జెన్సీ ఫిజీషియన్లు), డా. నాగేంద్ర (పల్మనాలజిస్టు), డా. సైదులు (గాస్ట్రోఎంటరాలజీ), డా. స్మిత, డా. దృష్టి (క్రిటికల్ కేర్), డా. స్వాతి (డెర్మటాలజిస్ట్), డా. డి. రాధా, డా. మంజుల, డా. శ్రీదివ్య (ఆప్టమాలజిస్టులు), డా. సత్యనారాయణ (మెడికల్ ఆఫీసర్) లు అవార్డులు పొందారు. అలాగే, ఆసుపత్రి నిర్వహణలో విశేష కృషిచేసిన డా. ఎన్. యోబు ను ఎక్సలెన్స్ ఇన్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్, పయనీర్ ఇన్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ అవార్డుతో ప్రత్యేకంగా సత్కరించారు.

## 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలి

# జిఓ నెంబర్ 282ను రద్దు చేయాలి

- అంబేద్కర్ చౌరస్తా వద్ద జీవో నెంబర్ 282 కాపీ దగ్ధం



**మేడ్చల్ - జూలై 7:(నవభూమి ప్రతినిధి)** ఘట్కేసర్ రాజీవ్ గృహకల్ప కాలనీలో అంబేద్కర్ చౌరస్తా వద్ద జీవో నెంబర్ 282ను దగ్ధం చేయడం జరిగింది ఈ జీవో ముఖ్య ఉద్దేశం ప్రతి కార్మికుడు రోజుకు10 గంటల పనిని చేయాలని సూచిస్తుంది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐటియు సీనియర్ నాయకులు చింతల యాదయ్య సిపిఎం మండల కార్యదర్శి ఎన్ సబిత మాట్లాడుతూ ఇప్పుడున్న విధంగానే ఎనిమిది గంటల పని దినాన్ని కొనసాగించాలని ఈ రాష్ట్ర ప్రభుత్వము తెచ్చినటువంటి 282 జీవోను వెంటనే రద్దు చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని రంగాల కార్మికులను ఏకం చేసి పోరాటాలను ఉధృతం చేసి తిరిగి ఎనిమిది గంటల పని విధానాన్ని సాధించుకుంటామని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించారు అదేవిధంగా 9 వ తారీకు జరిగే దేశవ్యాప్త సమ్మెను అన్ని రంగాల కార్మికులు పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు గుర్రం నాగమణి అలివేలు రాజీవ్ గృహకల్ప సిపిఎం పార్టీ నాయకులు అరుణ సునీతా దేవి పోచారం మున్సిపల్ కార్మిక అధ్యక్షుడు గాంధారి అశోక్ వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు

# శక్తి పంప్స్ (ఇండియా) లిమిటెడ్ క్యూఐపి ఇష్యూ వల్ల రూ.292.60 కోట్ల సేకరణ

**హైదరాబాద్, 07 జూలై (నవభూమి):** శక్తి పంప్స్ (ఇండియా) లిమిటెడ్ సంస్థాగత పెట్టుబడిదారులకు దాని క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్లేస్‌మెంట్ (క్యూఐపి) ఇష్యూను విజయవంతంగా ముగించినట్లు ప్రకటించడానికి సంతోషంగా ఉంది, దీని ద్వారా రూ.292.60 కోట్లు సేకరించారు. క్యూఐపి ఇష్యూకు ఇప్పటికే ఉన్న కొత్త ప్రముఖ సంస్థాగత పెట్టుబడిదారుల నుండి అద్భుతమైన స్పందన లభించింది, ఇది కంపెనీ భవిష్యత్తు వృద్ధి అవకాశాలు మొత్తం పనితీరుపై వారి విశ్వాసాన్ని ప్రదర్శిస్తుంది. క్యూఐపి నుండి వచ్చే ఆదాయాన్ని మధ్యప్రదేశ్‌లోని పితంపూర్‌లో 2.20 జీ డబ్ల్యూ ఉత్పత్తి సామర్థ్యంతో దాని అనుబంధ సంస్థ శక్తి ఎనర్జీ సొల్యూషన్స్ లిమిటెడ్ ద్వారా గ్రీన్‌ఫీల్డ్ హై ఎఫిషియెన్సీ సోలార్ డీసీఆర్ సెల్ సోలార్ పీవీ మాడ్యూల్స్ తయారీ కర్మాగారాన్ని స్థాపించడానికి ఉపయోగించబడుతుంది. క్యూఐపి ఇష్యూ ధర ఒక్కో షేరుకు రూ.918.00గా నిర్ణయించబడింది, ఇది సెబీ ఫ్లోర్ ధర అయిన రూ.965.96 కంటే 4.97% తగ్గింపు, ఈ ఆదాయం కంపెనీ ఆర్థిక స్థితిని మరింత బలోపేతం చేస్తుంది, దాని వ్యూహాత్మక లక్ష్యాలను సాధించడానికి వీలు కల్పిస్తుంది. శక్తి పంప్స్ (ఇండియా) లిమిటెడ్ చైర్మన్ శ్రీ దినేష్ పాటిదార్ మాట్లాడుతూ, "మా క్యూఐపి ఇష్యూకు వచ్చిన ఉత్సాహభరితమైన ప్రతిస్పందనతో మేము చాలా సంతోషిస్తున్నాము. ఈ విజయవంతమైన నిధుల సేకరణ మా పెట్టుబడిదారులు మా వ్యాపార



నమూనా వృద్ధి వ్యూహంపై కలిగి ఉన్న నమ్మకాన్ని నొక్కి చెబుతుంది. శక్తి పంప్స్ తన పెట్టుబడిదారుల నిరంతర మద్దతు కోసం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తుంది కంపెనీకి ఆశాజనకమైన భవిష్యత్తును అంచనా వేస్తుంది.

# కబ్జాదారుల నుండి ప్రభుత్వభూమిని కాపాడండి

**మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్**

**సర్వే నెంబర్ 684లో కోట్ల రూపాయల ప్రభుత్వం భూమి స్వాహా?**



**కుత్బుల్లాపూర్ – జూలై 7:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ గ్రామ రెవిన్యూ లో సెర్వే నెంబర్ 684లో కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వభూమి ని కొందరు పట్టపగలు కబ్జాకు యత్నించి నిర్మాణలు చేపడుతున్నారని దుందిగల్ తహసీల్దార్ మతిన్ కి పిర్యాదు చేసారు 5 సంవత్సరాల క్రితం 1000గజలు తాండ ప్రజల అవసరం కోసం మల్టి పర్పస్ కమ్యూనిటీ ఫంక్షన్స్ హాల్ నిర్మాణం కోసం దరఖాస్తు పెట్టుకుంటే ఇప్పటి వరకు కేటాయించలేదు. ప్రభుత్వ భూమి ఆక్రమించి ఖబ్జా దారులు పట్టా పగలు తప్పుడు పత్రాలు సృష్టించి నిర్మాణం చేస్తుంటే చలనం లేదు.ప్రభుత్వ భూమిని నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేటు వ్యక్తుల నిర్మాణంచేపడుతున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు దుండిగల్ జిన్నారం సరిహద్దులు తెలేవరకు అక్కడ ఎలాంటి నిర్మాణలు చెపట్టాకూడదని కోరారు 684 సర్వే నెంబర్ లోని 425.24ఎకరాలు గుర్తించి సరిహద్దులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రవీందర్ నాయక్ పాల్గొన్నారు


# చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తాం

**ర్యాలంపాడు రిజర్వాయర్ వద్ద మోటార్‌ను ఆన్ చేసి నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**

**గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**

**ర్యాలంపాడు కుడి కాలువకు నీటి విడుదల**

**ధరూరు, జూలై 7:(నవభూమి ప్రతినిధి)** చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. జోగుళాంబ గద్వాల జిల్లా, ధరూరు మండల పరిధిలోని ర్యాలంపాడు రిజర్వాయర్ కుడి కాలువకు సోమవారం ఆయన పూజలు చేసి నీటిని విడుదల చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది ర్యాలంపాడు రిజర్వాయర్ నుంచి ఆయకట్టుకు సకాలంలో సాగు నీటిని అందిస్తున్నామన్నారు. రైతులు సమన్వయంతో వ్యవహరిస్తూ సాగు నీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు, వ్యవసాయానికి అన్ని విధాలుగా అండ గా ఉంటోందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురువ హనుమంతు, జడ్పీ మాజీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ జంబు రామన్‌గౌడ, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, మాజీ ఎంపీపీ విజయ్, జడ్పీటీసీ మాజీ సభ్యుడు రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, డీఆర్ విజయ్, డీవై రామన్న, శ్రీరాములు, రాముడు, విజయ్ రెడ్డి, నర్సింహులు, తిమ్మప్ప, పురుషోత్తం రెడ్డి పాల్గొన్నారు.



# మహిళల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

- **పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ గాంధీ**
- **ఇందిరా మహిళ శక్తి పథకం ద్వారా లక్షల మందికి లబ్ధి**
- **2023, 25 మధ్యకాలంలో రూ.2.80 కోట్ల వడ్డీ లేని రుణాలు మంజూరు**





**కూకట్ పల్లి, జూలై 7, (నవభూమి ప్రతినిధి):** మహిళ శక్తి వేడుకల సందర్భంగా వివేకానందనగర్‌లో గౌరవ పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కూకట్‌పల్లి పట్టణ మహిళా సమాఖ్య సర్కిల్ 24 పరిధిలోని కూకట్‌పల్లి (పార్ట్), హైదర్‌నగర్, ఆల్విన్ కాలనీ డివిజన్లకు చెందిన స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీసీ గంగాధర్, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, ప్రాజెక్టు ఆఫీసర్ రాజశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ... 2023, 25 మధ్యకాలంలో 1,447 ఎస్ హెచ్ జి లకు రూ.2.80 కోట్ల వడ్డీ లేని రుణాలు మంజూరు చేశామని తెలిపారు. అదేవిధంగా ఈ రుణాలతో పాటు ప్రమాద బీమా వంటి లబ్ధిదారులు కూడా కలనున్నాయని, మహిళ శక్తి స్కీమ్ ద్వారా పెట్రోల్ బంక్, ఎలక్ట్రిక్ బస్సులు, సోలార్ యూనిట్లు, కిచెన్, క్యాటరింగ్ రంగాల్లో మహిళలు లబ్ధి పొందవచ్చు అని తెలిపారు. గ్రూప్‌లకు రూ.1 నుంచి 20 లక్షల వరకు, వ్యక్తిగత రుణంగా రూ.3 నుండి 3.5 లక్షల వరకు బ్యాంక్ లింకేజీ ద్వారా సదుపాయాలు లభిస్తాయని పేర్కొన్నారు. 18 నుండి 60 సంవత్సరాల వయస్సు కలిగిన ప్రతీ మహిళా ఈ గ్రూపుల్లో చేరి అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని సూచించారు. ఆరోగ్య పరిరక్షణలో భాగంగా మలేరియా, డెంగ్యూ నివారణకు ఐ ఈ సి క్యాంపులు నిర్వహించాలని సూచించారు. ఇందిరా మహిళ శక్తి పథకం మహిళలకు ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా ఉందని గాంధీ అన్నారు. ప్రతి మహిళా స్వయం సహాయక సంఘంలో చేరి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని, ఆర్థికంగా బలోపేతం కావాలి. మీకు ఏ సమస్య వచ్చినా నా దృష్టికి తీసుకురావాలి. అండగా నిలుస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, దొడ్ల రామకృష్ణ గౌడ్, పోతుల రాజేందర్, ఎండి ఇబ్రహీం, చంద్రమోహన్ సాగర్, సి ఓలుగా పాపయ్య గౌడ్, ముస్తఫా, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్క నిరుపేదకు సీఎం సహాయ నిధి

- **ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్**
- **ఎంఎల్ఏ కార్యాలయంలో లబ్ధిదారులకు రూ.31,99,500/- విలువైన 83 సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

**కుత్బుల్లాపూర్– జూలై 7:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ నాయకత్వంలో ఇవాళ చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో మొత్తం 83 మంది లబ్ధిదారులకు రూ.31,99,500 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి సిఎం ఆర్ఎఫ్ చెక్కు లనుపంపిణీ చేశారు. వివిధ డివిజన్లకు చెందిన లబ్ధిదారులకు చెక్కులుఅందజేయడం జరిగింది:125 డివిజన్ %–%లబ్ధిదారులు: 7, నిధులు: ?2,56,000పాల్గొన్నవారు – పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, ఇబ్రహీం ఖాన్, చిన్నా చౌదరి, శివ నాయక్, ప్రసాద్,మహేష్,మహిళానాయకురాలు వినోదా.126 డివిజన్ %–% లబ్ధిదారులు: 7, నిధులు: ?3,47,000పాల్గొన్నవారు – కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, నాయకులు మెట్ల శ్రీను 127 డివిజన్ %–% లబ్ధిదారులు: 5, నిధులు: ?76,500పాల్గొన్నవారు – కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్, సీనియర్ నాయకులు సుధాకర్, ఓంకార్ రెడ్డి, క్రాంతి యాదవ్, కార్తీక్ గౌడ్, సతీష్ గట్టోజీ, తేజా యాదవ్.128 డివిజన్ %–% లబ్ధిదారులు: 4, నిధులు: ?1,14,500 పాల్గొన్నవారు – సీనియర్ నాయకులు మహమ్మద్ రఫీక్, ఆకుల ప్రభాకర్ గుప్త, కెపి.వెంకటేష్, బండారు వరప్రసాద్.129 డివిజన్ %–% లబ్ధిదారులు: 8, నిధులు: ?3,09,000 పాల్గొన్నవారు – కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, హెచ్ఏఎల్ బషీర్.

130 డివిజన్ %–% లబ్ధిదారులు: 9, నిధులు: ?3,39,000పాల్గొన్నవారు – మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, నాయకులు రాజ్ కుమార్, దుర్గా రావు, శేషా చారి, నూక రాజు, వెంకట్ రెడ్డి...131 డివిజన్ %–% లబ్ధిదారులు: 8, నిధులు: ?4,18,500పాల్గొన్నవారు – మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్, నార్లకంటి బాలయ్య, బొంబాయి శ్రీను 132 డివిజన్ %–% లబ్ధిదారులు: 13, నిధులు: ?4,96,000పాల్గొన్నవారు – కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, సంపత్ గౌడ్, యేసు, ఎల్లా గౌడ్, ఆటో బలరాం, అరుణా రెడ్డి, విజయ్ హరీష్..నిజాంపేట కార్పొరేషన్– లబ్ధిదారులు : 4, నిధులు: ?1,82,000పాల్గొన్నారు – మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు రవి కిరణ్, గాజుల సుజాత..దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీ, ఇతరులకు చెందిన లబ్ధిదారులు: 18 మంది, నిధులు: ?6,61,000పాల్గొన్నారు – మాజీ ఎంపీపీ సన్న కవితా శ్రీశైలం యాదవ్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి ఒక్క లబ్ధిదారునికి సమయానికి ఆర్థిక సాయం అందేలా చూస్తున్నాం. ఆరోగ్య సమస్యల సమయంలో ప్రభుత్వం తరఫున ఈ సాయం ఎంతో అవసరమవుతుందని వారు తెలిపారు.









# ఓక్‌వుడ్ ఇంటర్నేషనల్ పాఠశాల - వన మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

**ఓక్‌వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్, హైదరాబాద్**







**హైదరాబాద్, 07 జూలై (నవభూమి):** పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరిది కీలక బాధ్యత అనే సందేశంతో, ఓక్‌వుడ్ ఇంటర్నేషనల్ పాఠశాలలో వన మహోత్సవ వేడుకలు ఎంతో ఉత్సాహంగా, విద్యార్థుల క్రియాశీలతతో కూడి ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూ కలిసి వృక్షారోపణ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు రకరకాల పుష్ప, ఫల మొక్కలను తీసుకువచ్చి పాఠశాల ప్రాంగణంలో నాటారు. మొక్కలు నాటడం వల్ల ప్రకృతి సమతుల్యత స్థిరపడుతుందని, భవిష్యత్ తరాల కోసం వృక్షాలు ఎంత ముఖ్యమో విద్యార్థులకు వివరిస్తూ పర్యావరణ ప్రేమను ప్రదర్శించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ లక్ష్మా రెడ్డి , వైస్ చైర్మన్ డా. శ్రీ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి , డైరెక్టర్ శారదా , ప్రిన్సిపాల్ శిరీషా , కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

వారు మాట్లాడుతూ 'ఒక్కొక్క మొక్కను నాటడం ద్వారా మన భవిష్యత్తును రక్షించగలం. ప్రతి విద్యార్థి బాధ్యతగా వృక్షారోపణలో పాల్గొనాలి. ఇది ప్రకృతికి మనం ఇచ్చే గొప్ప కానుక" అన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పర్యావరణ పరిరక్షణ అభివృద్ధి జాతీయ సలహాదారు, టీఆర్ఎస్ఎంఏ జాతీయ సలహాదారు, తెలంగాణ రాష్ట్ర గ్రీన్ అంబాసడర్ డా. లయన్ కొమటిరెడ్డి గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

వారు విద్యార్థులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ "భారతదేశం 2028లో %జుశ్రా%-33 (క్లైమేట్ ఛేంజ్ ప్రపంచ గ్లోబల్ కాన్ఫరెన్స్)కు ఆతిథ్యం ఇస్తున్న సందర్భంలో, ఇప్పటి నుండి ప్రతి విద్యార్థి వాతావరణ మార్పులపై అవగాహన పెంచుకోవాలి. పర్యావరణ పరిరక్షణ మన భవిష్యత్తుకు మార్గదర్శకమవుతుంది. ప్రపంచ దేశాలు మన దేశానికి రావడానికి సన్నద్ధం అవుతున్నాయి మన పిల్లలు కూడా గ్లోబల్ చొరవలలో భాగస్వాములు కావాల్సిన అవసరం ఉంది" అని చెప్పారు.అంతేకాక, పాఠశాల విద్యార్థులందరికి పర్యావరణ పరిరక్షణపై వినూత్న ఆలోచనలు, ప్రాజెక్టులు సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో పర్యావరణపట్ల ప్రేమ, బాధ్యత భవిష్యత్తును మార్చే సామర్థ్యాన్ని కలుగజేసింది



# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి

■ మేడ్చల్ అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ఆదేశాలు





**మేడ్చల్-నవభూమి బ్యూరో, జూలై 7:** ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధికగుప్తాఅధికారులనుఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలతో కలిసి అదనపు కలెక్టరు 102 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు రాధికగుప్తా మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం ఉండకూడదని అన్నారు. ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి అర్జీదారులకు ఎందుకు తిరస్కరిస్తున్నామనే విషయాన్ని తప్పనిసరిగా వివరంగా తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు





**మేడ్చల్- జూలై 7:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ జిల్లా గుండపోచంపల్లి మున్సిపల్ పరిధిలో మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎం ఆర్ పి ఎస్ కమిటీ అధ్యక్షులు దప్పు మల్లికార్జున్, ఉపాధ్యక్షులు పి నవీన్, యువసేన అధ్యక్షులు ముక్కిడిగల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కు అండగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పనిచేస్తుందని అన్నారు. ఎమ్మార్పీఎస్ కేవలం మాదిగ కులానికే కాకుండా సబ్బండ వర్గాలకు పనిచేస్తుందని తెలిపారు. ఎమ్మార్పీఎస్ కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా భారత దేశంలో అన్ని రాష్ట్రాలలో ఎమ్మార్పీఎస్ ఏర్పాటు అయిందని, దీనికంత కృషి చేసిన ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగకే దక్కుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఎస్ మండల నాయకులు పి రవీందర్ మాదిగ, డి మహేష్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు డి. నర్సింగరావు మాదిగ, జె నవీన్, బుర్క గల శ్రీనివాస్ మాదిగ, మధు నవీన్ బాబు నిఖిల్ పవన్ శ్రీకాంత్ నటరాజు రఘు తదితరులు పాల్గొన్నారు.శ్రీరంగాపురంలో.. ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని శ్రీరంగ వరంలో ఎమ్మార్పీఎస్ 31 వసంతాన్ని పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, మాజీ సర్పంచులు కత్తి సురేందర్, కోరివి పోచయ్య, మాజీ వార్డ్ మెంబర్లు గిన్నారం సంగం, చింతల్ రాములు, బొర్ర ఎల్లేశా, కో-ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ జీడిపల్లి భూపాల్, కొరివి బాలరాజు దాడి బిక్షపతి, మరిగాని నరసింహ, ఎమ్మార్పీఎస్ నాయకులు తోకటి శ్రీహరి, బి. కృష్ణ, కే. రఘురాం, పి. కిరణ్ కుమార్, కే. సాయిబాబా, ఎం. బాల ప్రసాద్, పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ సబ్బండ వర్గాలకు అండ



**కుత్బుల్లాపూర్ - జూలై 7:(నవభూమి ప్రతినిధి)** బడుగు బలహీన వర్గాల కు అండగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పనిచేస్తుందని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట డివిజన్ బస్టాండ్ ప్రాంతంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ జెండాను ఆర్టీసీ విభాగం మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్ వల్లూరి బాబు మాదిగ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్న రిజర్వేషన్లను పంచుకోవడమే కాకుండారి జర్వేషన్లను పెంచుకోవడానికి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ కేవలం మాదిగ కులానికే కాకుండా సబ్బండ వర్గాలకు పనిచేస్తుందని తెలిపారు. ఎమ్మార్పీఎస్ కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా భారత దేశంలో అన్ని రాష్ట్రాలలో ఎమ్మార్పీఎస్ ఏర్పాటు అయిందని, దీనికంత కృషి చేసిన ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగకే దక్కుతుందని ఆయన అన్నారు. అనంతరం మాదిగ జర్నలిస్ట్ ఫోరం నాయకులు డప్పు రామస్వామి ఎర్ర యాకన్న మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈదుముడి గ్రామంలో స్థాపించిన ఎమ్మార్పీఎస్ నేడు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో ఎమ్మార్పీఎస్ జెండా రెపరెపలాడుతుందని గుర్తు చేశారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పోరాటం వాళ్ళని ఈరోజు ఆరోగ్యశ్రీ పెన్షన్ వికలాంగులకు పెన్షన్ వితంతులకు పెన్షన్ అనేక కుటుంబాలకు సామాజిక న్యాయం జరుగుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, దళిత రత్న అవార్డు గ్రహీత బండ మహేందర్, దౌపాటి మల్లేష్, ఎర్ర వీరన్న, ఎర్ర సైదులు, అనిల్, ప్రభాకర్, చిప్పలపల్లి బాబురావు, బాబు, మాదిగ జర్నలిస్ట్ ఫోరం మేడ్చల్ జిల్లా కన్వీనర్ జోగు వెంకట్, స్వామి దాస్, రామకృష్ణ, బాలాజీ మాదిగ, దౌపాటి రమేష్, పాల్గొన్నారు.

## సామరిటన్ పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా వన మహోత్సవం







**హైదరాబాద్, 07 జూలై (నవభూమి):** వన మహోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించిన సామరిటన్ పబ్లిక్ స్కూల్, ICSE శాఖ తేదీ: 7 జూలై 2025 ? స్థలం: సామరిటన్ పబ్లిక్ స్కూల్, ICSE బ్రాంచ్ పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో, సామరిటన్ పబ్లిక్ స్కూల్-ICSEశాఖ వన మహోత్సవాన్ని జూలై 7వ తేదీన ఘనంగా నిర్వహించింది. ఈ వేడుకల్లో పాఠశాల చైర్మన్ లక్సమా రెడ్డి ప్రిన్సిపాల్ దేవి, ఇంచార్జిలు, విద్యార్థులు,

## రాష్ట్రంలో పండుగలా వ్యవసాయం

### మన్ననూరులో గిరిజన భవన్ ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు

### - రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**అచ్చంపేట, 07 జూలై (నవభూమి):** రాష్ట్రంలో వ్యవసాయా న్ని పండుగ చేసిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వానిదేనని రెవెన్యూ, గృహ నిర్మా ణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నాగర్‌కర్నూలు జిల్లా, అమ్రాబాద్ మండలంలోని మన్ననూరులో సోమవారం నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటితో పాటు, ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, నాగర్‌కర్నూలు ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి పాల్గొన్నారు. ముందుగా రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం అమ్రాబాద్ ప్రధాన రహదారి నుంచి ప్రశాంత్‌నగర్ వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. గిరిజన భవన్ ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత ఇందిరమ్మ గృహ నిర్మాణ అనుమతి పత్రాలను చెంచులకు పంపిణీ చేశారు.

# నిజాంపేటలోని జంగారి కుంట స్థలాన్ని

# పూర్తిస్థాయి పార్కుగా నోటిపై చేయాలి

- జంగారి కుంటను కబ్జా కాకుండా తగిన చర్యలు తీసుకోవాలి
- మూడుసార్లు గెలిచిన హామీ నెరవేర్చని ఎమ్మెల్యే వివేక్

**కుత్బుల్లాపూర్ - జూలై 7:(నవభూమి ప్రతినిధి)** బాచుపల్లి మండలం నిజాంపేటలోని సర్వేనెంబర్ 17, 19,20లో గల జంగారి కుంట ప్రభుత్వ స్థలం కబ్జాలకు గురికాకుండా కాపాడాలని, గతంలో స్థానిక హ్యాట్రిక్ ఎమ్మెల్యే వివేకానంద ఎన్నికల సమయంలో కాలనీ ప్రజలకి హామీ ఇచ్చిన విధంగా, ప్రజా అవసరాల రీత్యా ఆ స్థలాన్ని పూర్తిస్థాయిలో జంగరి కుంట పార్కుగా నోటిఫికేషన్ చేయాలని నిజాంపేట్ బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో కాలనీ ప్రజలు స్థానిక బిజెపి నాయకులతో కలిసి బాచుపల్లి ఎమ్మార్వో కార్యాలయంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుత టీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద మూడుసార్లు జరిగిన ఎన్నికల్లో సందర్భంగా జంగరి కుంట స్థలాన్ని పార్క్ చేస్తానని హామీ ఇచ్చి, ఇప్పటివరకు నెరవేర్చకుండా కాలనీ ప్రజలను మభ్యపెడుతున్నాడని కాలనీ ప్రజలు మూకుమ్మడిగా టీఆర్ఎస్ కి ఓట్లు వేస్తే ఎమ్మెల్యే గా గెలిపిస్తే ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చడం లేదని ఇదే పార్కు గురించి 2022లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అప్పటి ఎమ్మార్వో కి వినతిపత్రం సమర్పించడం జరిగిందని కొంతమంది తప్పుడు పత్రాలతో జంగరికుంట స్థలాన్ని కబ్జా చేయాలనీ చూస్తున్న వారిపై చర్యలు తీసుకోవడం లేదని. పాత నక్ష ప్రకారం ఎమ్మెల్యే హామీ ఇచ్చిన విధంగా ప్రభుత్వ స్థలాన్ని కాపాడి జంగారి కుంట పార్క్ వేసి హద్దులు ఏర్పాటు చేస్తే స్థానిక ప్రజలు వారి సొంత డబ్బులను వెచ్చించి పార్కుగా అభివృద్ధి చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని వెంటనే ఫీల్డ్ విజిట్ చేసి సర్వే ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి నాగరాజు , పార్లమెంట్ మీడియా సెల్ కన్వీనర్ సుమన్ రావు, ప్రధాన కార్యదర్శి సచిన్, బీజేవైఎం అధ్యక్షులు రాజేష్, కాలనీవాసులు ప్రభాకర్ ,శరత్, చరణ్, మహేష్, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు










# ఆహ్లాదం అధ్వాన్నం..!

- కళావిహీనంగా మారిన అండర్ బ్రిడ్జి పార్కు
- పార్కును చిదిమేసి స్థలం కబ్జా చేసిన వ్యాపారి
- పట్టించుకోని మున్సిపల్ యంత్రాంగం

**మంచిర్యాల, 07 జూలై (నవభూమి):**జిల్లా కేంద్రంలో ప్రజల కోసం రూ. 20 లక్షలతో ఏర్పాటు చేసిన మినీ పార్కు రూప రేఖలు పూర్తిగా మారిపోయాయి. పార్కు ను సమూలంగా చిదిమేసిన ఓ చిరు వ్యాపారి ఆ స్థ లంలో కుటుంబంతో సహా తిష్ట వేసినప్పటికీ మున్సి పల్ యంత్రాంగం పట్టించుకోవడం లేదు. దీంతో ఇంత కాలం ప్రజలకు ఆహ్లాదాన్ని పంచిన అండర్ బ్రిడ్జి ఏరి యా పూర్తిగా కలావిహీనంగా దర్వనమిస్తోంది. మినీ పార్కులో ప్రస్తుతం గత స్మృతికి చిహ్నంగా కొన్ని పక్షు ల బొమ్మలు, ఇతర పరికరాల మాత్రమే మిగిలాయి. మినీ పార్కు ముందు నుంచి నిత్యం వందలాది మంది పట్టణ ప్రజలు రాకపోకలు సాగిస్తూ అ?ధికారుల వైఖరి పట్ల చీవాట్లు పెడుతున్నారు.

**రూ. 20లక్షలతో అభివృద్ధి....**

జిల్లా కేంద్రంలోని శ్రీనివాసటాకీస్ ఏరియా, కాలేజీ రోడ్డును కలుపుతూ ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం జరిగింది. శ్రీనివాస్ టాకీస్ ఏరియా నుంచి కాలేజీ రోడ్డు వైపు వె ళ్లేందుకు బ్రిడ్జి కింద అండర్ పాస్ ఏర్పాటు చేసి ఇరు వైపుల సర్వీసు రోడ్లు నిర్మించారు. అండర్ పాస్ వద్ద రూ. 20లక్షలు జనరల్ ఫండ్ వెచ్చించి ఇరువైపుల అం దమైన మొక్కలు, వాల్ పెయింటింగ్స్‌తో పాటు వివిధ రకాల జంతువులు, పక్షి బొమ్మలను ఏర్పాటు చేసి ప్రజ లకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేశారు. 2018-19 సమయంలో అప్పటి కలెక్టర్ బారతీ హొలీకేరీ ఆదేశాల మేరకు మున్సిపల్ అప్పటి కమిషనర్ స్వరూ ప రాణి పార్కు అభివృద్ధి పనులు స్వయంగా పర్యవే క్షించారు. అండర్ బ్రిడ్జి ఏరియా మినీ పార్కుగా అభి వృద్ధి చెందడంతో చూపరులను అమితంగా ఆకట్టుకు నేది. గతంలో పార్కు ప్రదేశంలో కొంత మంది చేతి వృత్తుల వారు స్థిరపడి తమ కార్యకలాపాలు కొనసా గించే వారు. ఆ సమయంలో అండర్ పాస్ వద్ద స్నా నాలు, మలమూత్ర విసర్జనలు చేయడంతో స్థానికులు ఆందోళనబాటపట్టారు. ఎన్ని ప్రయత్నాలు చేసిన చేతి వృత్తుల వారు ఆస్థలాన్ని ఖాళీ చేయకపోవడంతో కలె క్టర్ ఆదేశాల మేరకు పోలీసు బందోబస్తు మధ్య కమి షనర్ స్వరూపరాణి వారిని అక్కడి నుంచి ఖాళీ చే యించి మినీ పార్కు ఏర్పాటుకు బాటలు వేశారు.

**కానరాని ఓడీఎఫ్...**

మంచిర్యాల మున్సిపాలిటిలో గతంలో వందశాతం బహిరంగ మలమూత్ర విసర్జన నిర్మూలనకు అధి కారులు శాయశక్తుల కృషి చేశారు. ఇందు కోసం వీదుల వెంట టాయిలెట్లు, మూత్రశాలలు నిర్మించారు. దీంతో పట్టణాన్ని వందశాతం బహిరంగ మలమూ త్ర విసర్జన రహితంగా ప్రభుత్వం ప్రకటించింది. అయి తే దానికి భిన్నంగా ప్రస్తుతం అదే దారిలో పట్టణం పయనిస్తోంది. నగరపాలక సంస్థగా మారినప్పటికీ వం దశాతం ఓడీఎఫ్(బహిరంగ మల మూత్ర విసర్జన) నిర్మూలన అమలు కావడం లేదు. ముఖ్యంగా చేతి వృ త్తుల వారు అండర్ బ్రిడ్జి ఏరియాను హస్తగతం చేసు కోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. పార్కును చదును చేసి అక్కడ శాశ్వత నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారు మలమూత్ర విసర్జన కోసం స్థానికంగా ఉన్న రైల్వే పట్టాలను ఆశ్రయిస్తున్నారు. దీంతో రైల్వే ట్రాక్‌కు సమీపంలో నివసిస్తున్న జనాలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈవిషయమై సంబంధిత అధి కారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోవడం లేదని వాపోతు న్నారు. మినీ పార్కు స్థలంలో ఏకంగా ఐదారు కుటుం బాలు శాశ్వత నివాసాలు ఏర్పాటు చేసుకోవడం గమనార్హం.

**కూరగాయల విక్రేతలతో రాకపోకలకు ఇబ్బంది...**

ఇదిలా ఉండగా ఓవర్ బ్రిడ్జి నుంచి మొదలు కొని కాలేజీ రోడ్డులో కూరగాయల విక్రయాలు జరుగుతు న్నాయి.